మాది పీపుల్స్ బడ్జెట్...




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన
మాజీ కౌన్సిలర్ జయమ్మ




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 85 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 23 మార్చి 2026


# మళ్లీ మాదే అధికారం

● సిద్దిపేటలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మంత్రి పదవి ● రూ.3500 కోట్ల రైతు భరోసా విడుదల ● ఎగుమతులు చేసే స్థాయికి రైతులు ఎదగాలి ● వ్యవసాయమూ తెలుసు.. చీడపీడలకు ఏ మందు వేయాలో తెలుసు ● అన్ని నియోజకవర్గాల్లో సమానంగా అభివృద్ధి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ● నర్మెట్టలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు ఉత్సవాల సభ ● వంట నూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన





**సిద్దిపేట,మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులు ఒకే విధంగా పంటలు వేయకుండా పంటల మార్పిడి చేసుకోవాలి.. దానివల్ల పంటలు పుష్కలంగా పండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటారు. వాణిజ్య పంటల సాగువైపు మళ్లాలి. రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నాం.. రాష్ట్రంలోని 73 లక్షల మంది రైతులకు ఈ పెట్టుబడి సాయం అందనుంది. రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో నర్మెట్ట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ పరిశ్రమను ఆదివారం మంత్రులతో కలిసి ప్రారంభించారు. అక్కడే నిర్మించతలపెట్టిన వంటనూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు ఉత్సవాల బహిరంగ సభలో రైతు భరోసా నిధులను సీఎం విడుదల చేశారు. ఇవాళ బ్యాంకులకు సెలవు దినం కావడంతో రైతుల ఖాతాల్లో రేపు డబ్బులు జమ కానున్నాయి. తొలి విడతగా ఎకరంలోపు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు ఖాతాల్లో జమకానున్నాయని, ఆ తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు, మిగతా2లో...

# కేంద్రమంత్రులతో మోడీ కీలక భేటీ

- పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ సమావేశం
- పెట్రోలియం, విద్యుత్, ఎరువులపై చర్చ
- సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- హాజరైన రాజ్‌నాథ్, అమిత్ షా, నడ్డా, పలువురు మంత్రులు



**న్యూఢిల్లీ మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమాసియా యుద్ధం తీవ్రతతో దేశంలో నెలకొన్న గ్యాస్ సంక్షోభం, ముడి చమురు కొరత వంటి అంశాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. యుద్ధం కారణంగా మిగతా2లో...

## మూసీని శుద్ధి చేయండి...


# ఇండ్లు కూల్చొద్దు

**కుల్చాల్సి వస్తే ముందుగా పేదలకు పునరావాసం కల్పించాలి**

**మూసీ పునరుజ్జీవంపై చర్చలో బీజేపీ అధ్యక్షులు రాంచందర్‌రావు**



**హైదరాబాద్, మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మూసీ ప్రక్షాళనలో భాగంగా శుద్ధి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు చెప్పారు. పేదల ఇండ్లను కూల్చకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ కూల్చాల్సి వస్తే ముందుగా పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో 'మూసీ నది పునరుజ్జీవనం-వాస్తవాలు' మిగతా2లో...




# శత్రువుల నౌకలు తప్ప అన్నింటినీ అనుమతిస్తాం..

**- హోర్ముజ్ సంధిపై ఇరాన్ ప్రకటన**

**ఇరాన్ , మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. శత్రువుల నౌకలు మినహా మిగిలిన దేశాల నౌకలు అన్నింటినీ హోర్ముజ్ జలసంధి నుంచి అనుమతిస్తామని ప్రకటించింది. 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని, మిగతా2లో...

# రైతుబంధు పాలన పోయి.. రాబందుల పాలన వచ్చే...

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




**హైదరాబాద్,మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతుబంధు పాలన పోయి రాబందుల పాలన వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ ద్వారా స్పందించారు. పండించిన పంటను కాంగ్రెస్ సర్కారు కొనకపోవడంతో నానాకష్టాలు పడుతున్న రైతన్నల గోడు తెలుసుకునేందుకు నవంబర్ 18న తాను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్‌కు వెళ్లానని గుర్తు చేశారు. అంతకు ముందురోజే ఆదిలాబాద్ జిల్లా ఆర్లీ(బీ)కి గ్రామానికి చెందిన తుడుం గణపతి మీడియాతో కష్టాలు చెప్పుకుంటూ కన్నీటి పర్యంతం అయ్యారని గుర్తు చేశారు.

మిగతా2లో...

## హైదరాబాద్‌ను మించి..

# అమరావతి!

- ● అన్ని విధాలా రాజధాని అభివృద్ధి
- ● నాలెడ్జ్ ఎకానమీని ఊహించే ఐటీకి ప్రోత్సాహం
- ● తిరుమల దర్శనాలలో ఏఐ టెక్నాలజీ వినియోగం
- ● కల్తీ నెయ్యికి ఆస్కారం లేకుండా ప్రయోగశాలలు
- ● భవిష్యత్తులో ఏఐ, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం
- ● రాష్ట్రాభివృద్ధికే స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్
- ● ప్రతి ఒక్కరూ 'గివ్ బ్యాక్ టు సొసైటీ'ని ఆచరించాలి
- ● ఐఎస్‌బీ లెర్నింగ్ సమ్మిట్-2026లో చంద్రబాబు



**హైదరాబాద్, మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీ రాజధాని అమరావతిని హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని నిర్మాణం కోసం భూ సమీకరణ చేశామన్నారు. రాజధానిని అద్భుత నగరంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. వైసీపీ హయంలో నాటి పాలకులు అమరావతిని శ్మశానం అంటూ గేలి చేశారని, తర్వాత దాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. 2024లో తమ ప్రభుత్వం వచ్చాక రాజధానిని పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. అమరావతిని స్మార్ట్, బ్లూ-గ్రీన్ రాజధానిగా అభివృద్ధి చేయడంతో పాటు హైదరాబాద్‌ను మించి ఎదిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. అమరావతిలో త్వరలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, భవిష్యత్‌లో క్వాంటం పరికరాల తయారీకి కూడా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సాంకేతికత, ఆర్థిక సంస్కరణలు, భవిష్యత్ ప్రణాళికలపై ప్రసంగించారు. ఆయన ఏమన్నారంటే.. మిగతా2లో...

# ఖమ్మం, ప్రజల జీవితాలను మెరుగుపరిచే.. పీపుల్స్ బడ్జెట్..!

● నేటి నుండి రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా నిధులు ● రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు

● రాష్ట్ర జీడీపీని పెంపొందించేలా బడ్జెట్ ప్రవేశపెట్టాం : ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క




# తొలివిడత రైతుభరోసా రూ.3446.94 కోట్లు

- నేడు రైతు ఖాతాల్లో జమ
- మొదట విడతలో ఎకరా వరకు అందరికీ వర్తింపు
- 68.90 లక్షల మంది రైతులకు లబ్ది
- ఏప్రిల్ రెండో వారంలో రెండో విడత రూ.2,650 కోట్లు




# కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

**25న పార్టీ సభ్యత్వానికి రాజీనామా : మాజీ మంత్రి జీవన్‌రెడ్డి**




# నేడు అసెంబ్లీలో వీవీపీ బిల్లు

- బేవరేజెస్ కార్పొరేషన్ వార్షిక నివేదిక ప్రతిపాదన

అపాయింట్‌మెంట్లు, సిబ్బంది హేతుబద్ధీకరణ బిల్లు



# మళ్ళీ మాదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

చివరి విడత గా రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నామని తెలిపారు. మొత్తం 45 రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో కేసీఆర్ హయాంలో రైతుల కోసం ప్రతినెలా రూ.2533 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం 28 నెలల్లో ప్రతి నెలా రూ.5500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందని చెప్పారు. తుఫాన్‌కి కామారెడ్డి ప్రాంతాల్లోని పొలాల్లో ఇసుక మేటలు వేశాయని, పంట నష్టం జరిగితే ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇచ్చామని అన్నారు. ఈ 28 నెలల్లో రైతుల కోసం లక్షా 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు. **రైతులు వాణిజ్య పంటల వైపు వెళ్లాలి..** ఒకప్పుడు క్వింటాల్ పసుపు అమ్మితే తులం బంగారం వచ్చేది, కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని సీఎం అన్నారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని సూచించారు. రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని, రంగారెడ్డి జిల్లా చుట్టూ ఒకప్పుడు పాడి పరిశ్రమ, పండ్ల తోటలు ఉండేవని, ఇప్పుడు రియల్ ఎస్టేట్‌తో అవన్నీ కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట మార్పిడి కోసం రైతులు పూనుకోవాలని, మిల్లెట్స్, ఆకు కూరలు లాంటి పంటలు పండించాలని సూచించారు. **ప్రయివేటు మోజు వద్దు** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్ద రైతు.. వ్యవసాయం గురించి ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియకపోవచ్చని, ఆయన వ్యవసాయశాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టమని ముఖ్యమంత్రి అన్నారు. పంట మార్పిడి కోసం కృషి చేయాలని బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ప్రధానిని కలుస్తామన్నారు. మహిళల కోసం సోదరుడిగా నిలబడుతానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అత్యుత్తమ శిక్షణ పొందిన టీచర్లు లక్ష మందికిపైగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకున్నామని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు.నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రయివేట్ మోజులో పడొద్దు.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఇంజినీరింగ్ పూర్తి చేస్తే ఉద్యోగం వస్తుందన్న గ్యారెంటీ లేదు కానీ ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు)లో చదువుకుంటే ఉద్యోగం కల్పించే బాధ్యత తనది అని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతినెలా రూ.2వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తామని తెలిపారు.**సిద్దిపేటలో అవకాశం ఇవ్వాలి** 2029లోనూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ గెలవాలని, ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యేను మంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటను 1984 నుంచి ఒకే కుటుంబం పాలిస్తోందని ఒక్కసారి ఇతరులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్‌లా తాము వ్యవహరించడం లేదని, నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితులను ఒప్పించాకే పనులు ప్రారంభించామని తెలిపారు."మూసీలో మీ మొసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోవడం లేదనుకుంటున్నారా? అభివృద్ధి జరగకుండా అడ్డం పడుకుంటామంటే ఊరుకుంటామా? ముఖ్యమంత్రినై సిద్దిపేటకు రాలేదా? 2029లో మళ్లీ గెలిచి సిద్దిపేటకు వస్తామ"ని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో రాజకీయంగా తనకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. కానీ వారి నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ నిజాయితీ నిరూపించుకుంటున్నామని చెప్పారు. నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు తాను ముఖ్యమంత్రి అయ్యాకే ప్రారంభమయ్యాయని చెప్పారు. నిధుల విషయంలో తానేమీ వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు.కావాలంటే.. 2014 నుంచి 2023 వరకు కొడంగల్‌కు ఎన్ని నిధులు ఇచ్చారు? తామొచ్చాక ఈ ప్రాంతానికి ఎన్ని నిధులు ఇచ్చామో లెక్కలు తీద్దామని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. పేదల కోసం పని చేస్తాం తప్ప రాజకీయ నాయకుల కోసం తాము పని చేయబోమని చెప్పారు. తనకు వ్యవసాయం తెలుసని, చీడపురుగులకు ఏ మందు వేయాలో బాగా తెలుసునని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

(మొదటి పేజీ తరువాయి)

సంస్కరణలు అందిపుచ్చుకుని1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకున్నాం. అదేదిశగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయ ఆధారిత రాష్ట్రం నుంచి పారిశ్రామిక, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశాం. ఐటీకి సూచికగా సైబర్ టవర్స్‌ను నిర్మించాం. 'నాలెడ్జ్ ఎకానమీ' భవిష్యత్తుని ముందుగానే అంచనా వేసి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాం. దీంతో బెంగుళూరు, చెన్నైలాంటి నగరాలను వదలి అంతర్జాతీయ సంస్థలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో అడుగుపెట్టాయి. అప్పట్లో నేను సెల్‌ఫోన్ గురించి మాట్లాడితే పంపుసెట్ల గురించి మాట్లాడాలని విమర్శించారు. జీనోమ్ వ్యాలీ ఏర్పాటు, ఐఎ?సబీ స్థాపన, ఫార్మా రంగంలో రెండు తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో నిలవడం కూడా అప్పటి నిర్ణయాల ఫలితమే. కరోనా సమయంలో హైదరాబాద్ నుంచి ప్రపంచానికి వ్యాక్సిన్ సరఫరా జరగడం ఈ ఎకోసిస్టం విజయానికి నిదర్శనం.**వైసీపీ హయాంలో..** వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. 2024లో తిరిగి అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రమంతా సర్వనాశనం అయింది. విభజన సమయం కంటే దారుణంగా రాష్ట్ర పరిస్థితి తయారైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనపై వేగంగా నిర్ణయాలు తీసుకున్నాం. ప్రస్తుతం పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ ముందంజలో ఉంది. ఇప్పటి వరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాం. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి అత్యంత కీలకం. గోదావరిలో భారీ వరదలు వచ్చినా తట్టుకునేలా దీన్ని నిర్మిస్తున్నాం. 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశాం. తర్వాత కాలంలో వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ రూ.1000 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాల్సి వస్తోంది. త్వరలో ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఇతర రాష్ట్రాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాం. అలాగే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తూ, విశాఖలో గూగుల్, రిలయన్స్ సహా డేటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నాం.**గ్రీన్ ఎనర్జీలో ఏపీ నెంబర్ 1** భవిష్యత్ సాంకేతికతలో కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటం, డ్రోన్స్, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం. వీటికి అనుగుణంగా డ్రోన్ సిటీలు, స్పేస్, ఎలక్ట్రానిక్స్ హబ్‌లను అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక ఇంధనాలు విద్యు త్ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించడమే లక్ష్యం. ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఇంధన కొరతలు, ముఖ్యంగా ఎల్పీజీ కొరత నేపథ్యంలో పీఎన్జీ ప్రాధాన్యం పెరిగింది. దక్షిణ భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానంలో నిలుస్తుంది.**తిరుమలలో ఏఐ సాంకేతికత** తిరుమలలో ఏఐ సాంతికేతికతను వినియోగించి దర్శనాల సామర్థ్యాన్ని 15--20 శాతం పెంచనున్నాం. ప్రసాదాల తయారీలో వినియోగించే పదార్థాలను ఆధునిక ప్రయోగశాలల ద్వారా నిరంతరం పరీక్షిస్తున్నాం. గతంలో ఉన్నట్లుగా కల్తీ నెయ్యి సమస్యలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నాం. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేలా 'డిజిటల్ హెల్త్ రికార్డులు' రూపొందిస్తున్నాం. భవిష్యత్తులో ఏఐ డాక్టర్ ్సవలు అందుబాటులోకి తీసుకురానున్నాం. రైతులకు ఏఐ ఆధారిత సేవలు అందించి వ్యవసాయాన్ని ఆధునికీకరించనున్నాం. ఉద్యాన, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఎగుమతులను పెంచాలని యువ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు.. 15 శాతం స్థిర వృద్ధి రేటు సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్తులో జనాభా అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని 'పాపులేషన్ మేనేజ్‌మెంట్'పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.**పీపీపీతోనే అభివృద్ధి** పీపీపీ మోడల్ ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. "పీపీపీ విధానంలో చేపట్టిన జేగురుపాడు విద్యుత్ ప్రాజెక్టు వంటివి విజయవంతమయ్యాయి. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారులు, ఎయిర్‌పోర్టులు వంటివి దేశ అభివృద్ధికి దోహదపడ్డాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం అరకు కాఫీని ప్రపంచ మార్కెట్లో ప్రమోట్ చేయడానికి 'నాంది' ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం దీనిని గ్లోబల్ స్థాయిలో ప్రోత్సహించేందుకు ఆనంద్ మహీంద్ర లాంటి ప్రముఖులు ముందుకు వస్తున్నారు. పేదల ఆర్థిక, సామాజిక పురోగతికి పీ4 కార్యక్రమం కీలకం. 'గివ్ బ్యాక్ టు సొసైటీ' భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలి." అని సీఎం పిలుపునిచ్చారు.

## ఖమ్మం, ప్రజల జీవితాలను మెరుగుపరిచే.. పీపుల్స్ బడ్జెట్..!

**ఖమ్మం,మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రజల జీవనస్థితిగతులను మెరుగుపరిచే పీపుల్స్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఆర్థిక ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా బడ్జెట్ను రూపొందించినట్లు చెప్పారు. బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో పుట్టడం తమ అదృష్టం అన్న భరోసాను ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తుందన్నారు.ఈ బడ్జెట్ సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదని, ప్రజల జీవనస్థితి గతులు మెరుగుపడేలా ప్రజల చుట్టూ తిరిగే అంకెలుగా ప్రస్తావించారు. కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ ఇందిరమ్మ జీవిత బీమా పథకం వర్తింప చేస్తామని, రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలకు జీవిత బీమా అందిస్తామని తెలిపారు. మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందిస్తున్నామన్నారు. యుక్త వయసులో సరైన నిర్ణయాలు తీసుకునేందుకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టినట్లు తెలిపారు.వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తామని , ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున మంజూరు చేస్తున్నాం అన్నారు. పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా అమలు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో 68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేశామని, రేపటినుండి 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని పేర్కొన్నారు.ప్రపంచీకరణకు అనుగుణంగా మన బిడ్డలకు నైపుణ్యం నేర్పేందుకు స్కిల్ యూనివర్సిటీని స్థాపించాం, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పుతున్నాం. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు రూ.2000 స్కాలర్షిప్ అందించబోతున్నా మన్నారు. విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్ ప్రవేశపెట్టామన్నారు.ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి వస్తాయని భట్టి విక్రమార్క వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి హామ్ మోడల్ ద్వారా రూ .13,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. జిడిపిలో దేశంలోనే రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచేందుకు క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని తీసుకువచ్చాం అన్నారు.గిరిజనుల భూములు సాగులోకి తీసుకువచ్చేందుకు 100% సబ్సిడీతో ఇందిరా సౌర గిరి జల వికాసం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

**జగిత్యాల,మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో తాను ఇకపై కొనసాగే పరిస్థితి లేదని సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగే పరిస్థితులు లేవని, ఈ నెల 25న సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. 20నెలలుగా జగిత్యాలలో జరుగుతున్న పరిణామాలు తనను ఈ నిర్ణయానికి తీసుకొచ్చాయని, మానసిక క్షోభను అనుభవించానని తెలిపారు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం బాధాకరమని, అయినప్పటికీ తన సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో పార్టీ వీడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. శాసన మండలిలో ఒంటరి పోరాటం చేశానని, ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాడినట్టు గుర్తు చేశారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం వల్ల పరిస్థితులు క్లిష్టంగా మారాయని తెలిపారు. పార్టీ కార్యకర్తల హక్కులను కాలరాస్తున్నారని, గౌరవం లేని చోట కొనసాగడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ నెల 25న బండారి గార్డెన్‌లో అభిమానులు, శ్రేయోభిలాషులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. తనకు జరిగిన అన్యాయంలో ఎమ్మెల్యే పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణంలో జాప్యం వల్ల ఉత్తర తెలంగాణకు కరువు ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఈ ప్రాజెక్టును విస్మరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో తన స్వేచ్ఛకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్నానని, ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాలతో తన అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు.

# కేంద్రమంత్రులతో మోడీ కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

భారత్‌లో గ్యాస్ నిల్వలు, విద్యుత్, ఎరువులు సరిపోను ఉన్నాయా? లేదా? అనే అంశంపై కేంద్ర మంత్రులతో ఆదివారం ప్రధాని ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసరాలైన గ్యాస్, విద్యుత్, ఎరువుల పంపిణీలో అంతరాయం లేకుండా చూడాలని మోడీ సూచించారు.మూడు వారాలకు పైగా జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో భారత్ ఇంధన కొరత, గ్యాస్ సరఫరాపై అనిశ్చితి నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దేశ ప్రజల్లోని భయాలను తొలగించాలనే ఉద్దేశంతో ప్రధానంగా ఇంధన భద్రత, సరిపోను నిల్వలు ఉండేలా చూసుకోవడం, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించడం వంటి వాటిపై దృష్టి సారించారు.

# మూసీని శుద్ధి చేయండి...ఇండ్లు కూల్చొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. నది పుట్టుక నుంచి చివరి వరకు సమగ్రంగా శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రైతులకు, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనం అందించాలంటే ఇది తప్పనిసరి అని పేర్కొన్నారు. మూసీ నది అంటే కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాదన్నారు. ఇది వికారాబాద్ జిల్లా నుంచి ప్రారంభమై, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల మీదుగా ప్రవహించి చివరికి కృష్ణా నదిలో కలుస్తోందని తెలిపారు.దాదాపు 240 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ నది పక్కన వేలాది మంది రైతులు పంటలు పండిస్తున్నారని గుర్తు చేశారు. పెరుగుతున్న కాలుష్యం కారణంగా ఈ నది నీటితో పండుతున్న పంటలు కూడా విషపూరితంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇది రైతులు, వినియోగదారుల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు ఉందని తెలిపారు. అందుకే ఈ ప్రాజెక్టును శుద్ధి చేయడం కాకుండా మన భవిష్యత్తుకు పెట్టుబడి అని తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు మొదట రూ.5,000 కోట్లు అని చెప్పారనీ, కొన్ని రోజుల్లోనే రూ.7,000 కోట్లకు పెంచారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టుల వ్యయంపై స్పష్టత లేదని విమర్శించారు. 12 మీటర్ల నుంచి 50 మీటర్ల వరకు బఫర్ జోన్ పెంచాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందన్నారు.

# శతృవుల నౌకలు తప్ప అన్నింటినీ అనుమతిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

లేకుంటే ఇరాన్‌లోని పవర్‌ప్లాంట్లపై దాడి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన కొన్ని గంటల్లోపే ఇరాన్ ఈ ప్రకటన చేసింది.ఐక్యరాజ్యసమితి ప్రతినిధితో ఇరాన్ ఈ విషయాన్ని వెల్లడించింది. దీంతో ఇంతకాలం హోర్ముజ్ జలసంధి విషయంలో అనుసరించిన వైఖరిలో ఇరాన్ కాస్త మెత్తబడ్డట్లు కనిపిస్తోంది. ఈ ప్రకటన ప్రకారం ఇరాన్ శతృదేశాలతో సంబంధం లేని నౌకల్ని ఇకపై హోర్ముజ్ నుంచి అనుమతిస్తారు. దీనికోసం భద్రత, రక్షణ కోసం ఇరాన్ సహకారం పొందాల్సి ఉంటుందని ఇంటర్నేషనల్ మ్యారిటైమ్ ఆర్గనైజేషన్‌లో ఇరాన్ ప్రతినిధి అలీ మౌసావి తెలిపారు. అవసరమైతే ఈ విషయంలో నౌకల రక్షణ కోసం ఐక్యరాజ్యసమితితో కలిసి పని చేస్తామని వెల్లడించారు. గల్ఫ్ తీరంలో నౌకాయన సిబ్బంది రక్షణ కోసం సహకరిస్తామని, దీనంతటికీ ఇరాన్ మీద శతృదేశాలు దాడులు చేయడమే కారణమని అన్నారు.దౌత్యమార్గం తమ మొదటి ప్రాధాన్యమని, అయితే, ఉద్రిక్తతలు తగ్గాలంటే పరస్పర విశ్వాసం, నమ్మకం అవసరమని ఆయన అలీ మౌసావి వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా దాడులు చేసిన తర్వాత నుంచి హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఒక్క చుక్క ఆయిల్ కూడా ఈ మార్గంలో అమెరికా, ఇజ్రాయెల్‌లకు వెళ్లనిచ్చేది లేదని తెలిపింది.

# రైతుబంధు పాలన పోయి.. రాబందుల పాలన వచ్చే...

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులో ఉంటున్నా ఆయన సోయాబీన్ పంటను కొనడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు ఇట్లాగే పంటను కొనకుండా వేధిస్తే, ఆయనకు మరణం తప్ప మరోమార్గం లేదని రోదించారని వివరించారు.రుణమాఫీ కాక, రైతుభరోసా రాక, అప్పుల బాధ తీవ్రమై మూడు రోజుల క్రితం గణపతి ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదనీ, ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యనే అని తెలిపారు.

# తొలివిడత రైతుభరోసా రూ.3446.94 కోట్లు

**హైదరాబాద్,మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకంలో భాగంగా తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వం రూ.3,446.94 కోట్లను విడుదల చేసింది. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం రైతుల ఖాతాల్లో ఆ డబ్బులు జమ కానున్నాయి. అయితే, తొలి విడతలో భూమి ఉన్న ప్రతి రైతుకూ ఒక ఎకరా వరకు(మొత్తం 57,44,907.19 ఎకరాలు) మాత్రమే ఇది వర్తించనున్నది. దీంతో 68,89,955 మంది రైతులకు లబ్ధిచేకూరనున్నది.ఏప్రిల్ రెండో వారంలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లను విడుదల చేయనున్నది. రెండో విడత పూర్తయ్యే సరికి 70 నుంచి 80 శాతం రైతులకు రైతు భరోసా పూర్తికానున్నది. అత్యధికంగా నల్లగొండ జిల్లాలోని 5,22,313 మంది రైతులకు 268.57 కోట్ల రూపాయల లబ్ధి చేకూరనున్నది. అత్యల్పంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 24,935 మంది రైతులకు 10.43 కోట్లు విడుదల కానున్నాయి.

# నేడు అసెంబ్లీలో వీవీపీ బిల్లు



**హైదరాబాద్,మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):**రెండు రోజుల విరామానంతరం రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం తిరిగి ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు ఆరంభమయ్యే సభలో స్పీకర్ తొలుత ప్రశ్నోత్తరాలను చేపట్టనున్నారు. అత్యంత కీలకమైన తెలంగాణ వైద్య విధాన పరిషత్ (వీవీపీ) బిల్లు సభ ముందుకు రానుంది. ప్రశ్నోత్తరాల్లో పురపాలక, పట్టణాభివృద్ధి, రవాణా, రోడ్లు, భవనాలు, ఎస్సీల అభివృద్ధి, మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం, విద్య, పరిశ్రమలు, వాణిజ్యం, హోం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన వివిధ అంశాలపై సభ్యులు ప్రశ్నలు వేయనున్నారు.అనంతరం రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన వార్షిక నివేదిక (2018-19)ను మంత్రి జూపల్లి కృష్ణారావు సభలో ప్రవేశపెట్టనున్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ హెల్త్‌కేర్ సర్వీసెస్‌గా మార్చిన నేపథ్యంలో సంబంధిత బిల్లును వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెడతారు. ప్రభుత్వ ఉద్యోగుల అపాయింట్‌మెం ట్లు, సిబ్బంది హేతుబద్ధీకరణ బిల్లును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెడతారు. ఆ తర్వాత 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై చర్చను స్పీకర్ ప్రారంభిస్తారు.

# అవసరం మాది ప్రయాణికులతో పని ఏంటి?.





**● మా బస్సులు మా ఇష్టం?.**

**తొర్రూర్ ప్రతినిధి ,మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో వరంగల్ రీజినల్ లోని తొర్రూర్ డి పో టి జి ఎస్ ఆర్ టి సి బస్ డిపో ఎంతో పేరుగాంచింది. ఇక్కడి నుండి అనేక డిపోల బస్సులు తోరూర్ నుండి వెళ్లినప్పటికీ కూడా ప్రయాణికుల రద్దీ మామూలుగా ఉండదు అని ప్రయాణికులు అంటున్నారు. ప్రతినిత్యం ఖమ్మం ,వరంగల్, హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళ్లి ప్రయాణికులు మామూలు రోజుల్లోనే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అవస్థలు పడే వారి బాధలను అందరూ గమనిస్తూనే ఉన్నారు. రాష్ట్రం లో ఎక్కడ కూడా ముఖ్యమంత్రి సమావేశం అనగానే ప్రతి డిపో నుండి ఎన్నో బస్సులను తరలించడంతో ప్రయాణికులు పడే బాధలు ఎవరికి పట్టవా అని డిపో మేనేజర్ పై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మామూలు రోజు అయితే వేరే విధంగా ఉండేది రంజాన్ పండుగ అందులో ఆదివారం సుదూర నుంచి వచ్చిన ప్రయాణికులు వారు పడే అవస్థలు అంతా ఇంతా కాదని ముందస్తు కొన్ని వాహనాలను పంపించి ప్రయాణికుల ఇబ్బందులకు గురి చేయకుండా చూసే బాధ్యత డిపో మేనేజర్ కు ఉన్నప్పటికీ కూడా బస్సులు తక్కువగా ఉండటంతో ఎటు వెళ్లాలని పిల్ల పాపలతో మూట ముల్లె సర్దుకుని ప్రయాణం అవుతున్న ప్రయాణికులకు దిక్కుతోచని విధంగా తొర్రూర్ బస్టాండ్ లో చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి అంటున్నారు ప్రయాణికులు. మామూలుగానే మహిళలకు ఉచిత బస్సు కావడంతో పురుషులకు సీట్లు దొరకకపోవడం వారు పడే అవస్థలు అంతా ఇంతా కాక ఇప్పుడు బస్సులు లేకపోవడంతో ఎవరికీ చెప్పుకోలేక ఎటు వెళ్లలేని పరిస్థితి ఉందని అంటున్నారు. ఉన్న కొద్ది బస్సులలో జనాలు పెరిగిపోయి కుస్తీ యుద్ధమే అవుతుందని మరొకసారి ఏవైనా కార్యక్రమాలు ఉంటే మరో మార్గం ఏమీ లేకపోవడంతో ఆర్టీసీ బస్సుల పై ఆధారపడి ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత డిపో మేనేజర్ కు ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొర్రూర్ బస్టాండ్ కి హనుమకొండ, మధిర, ఖమ్మం, కోరుట్ల, మెట్పల్లి, పరకాల ,నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, హైదరాబాద్, దిల్సుఖ్నగర్, మహబూబాద్, నర్సంపేట ఇలా ఎన్నో డిపోల బస్సులు తొర్రూర్ బస్టాండ్ వచ్చినప్పటికీ కూడా ప్రయాణికుల రద్దీ తగ్గటం లేదని ఇప్పుడు బస్సులు లేక ప్రయాణికులు పడే అవస్థలు ఎవరు చూస్తారు అన్నట్లుగా ఉందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఇక్కడ నుండి రైల్వే మార్గం కానీ ప్రైవేటు వాహనాలు కూడా ఎటు వెళ్లాలన్న దొరకవని అందులో బస్టాండ్ నుండి 7:30 కి చివరి బస్సులు కావడంతో ప్రయాణికులు పడే అవస్థలు చెప్పుకోలేని విధంగా ఉన్నాయని అంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు మరో మారు ఇలాంటి పరిస్థితులు ఉన్న సమయంలో కొద్దిగా పంపించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులకు ఉందని అంటున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

# మాజీ కౌన్సిలర్ జయమ్మ

**● రూ.3 వేల ఆర్థిక సహాయం**



**పరకాల, మార్చి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని 18వ వార్డుకు చెందిన వృద్ధుడు పసుల సమ్మయ్య మరణం కుటుంబ సభ్యులకు విషాదాన్ని మిగిల్చింది. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు జయమ్మ అక్కడికి చేరుకుని పార్థివదేహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖాన్ని పంచుకుంటూ ధైర్యం చెప్పారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి అండగా నిలుస్తూ తనవంతుగా రూ.3000 ఆర్థిక సహాయం అందజేశారు. ఇలాంటి సమయంలో తోడుగా నిలవడం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. పసుల సమ్మయ్య సాదాసీదా జీవితం గడిపిన మంచి వ్యక్తిగా స్థానికులు గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు. జయమ్మ చేసిన సహాయాన్ని స్థానికులు అభినందిస్తూ, ఆమె మానవత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మా భగవతి విశాల్ జాగరణ్“ ఒక శక్తివంతమైన ఆధ్యాత్మిక సాధన

## డిజిపి, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్




**హైదరాబాద్, మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మా భగవతి విశాల్ జాగరణ్“ ఒక శక్తివంతమైన ఆధ్యాత్మిక సాధనం అని, ఇది భక్తులు దివ్యమాతతో అనుసంధానం కావడానికి, ఆధ్యాత్మిక ఎదుగుదలను పొందడానికి సహాయపడుతుందని, దేవత పట్ల భక్తిని మరియు కృతజ్ఞతను వ్యక్తపరచడానికి, శాంతియుత, సంపన్నమైన జీవితం కోసం ఆమె ఆశీర్వాదం కోరడానికి ఒక మార్గమని తెలంగాణ డిజిపి, డైరెక్టర్ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో శిఖా గోయల్ తెలిపారు. సనాతన సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా, దైవిక రక్షణ, కుటుంబాల ఆశీర్వాదం కోసం ప్రేమ, కరుణ, భక్తి, ధర్మం వంటి విలువలను పెంపొందించేందుకు హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్ గ్రౌండ్స్ లో శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్ హైదరాబాద్ మా వైష్ణో దేవి మాత కు అంకితం చేస్తూ “మా భగవతి విశాల్ జాగరణ్“ ను అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శిఖా గోయల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, మాట్లాడుతూ జాగరణ్ ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించి, మనస్సును మరియు ఆత్మను శుద్ధి చేస్తుందిని అన్నారు. మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్ హైదరాబాద్ కోర్ కమిటీ సభ్యులు రామ్ కిషన్ అగర్వాల్, అంజనీ కుమార్ అగర్వాల్, రాకేష్ నర్సింగ్‌పురియా, సంజయ్ అగర్వాల్, ధీరజ్ అగర్వాల్, మనీష్ అగర్వాల్, పురుషోత్తం అగర్వాల్, ముఖేష్ అగర్వాల్, రాకేష్ జలాన్, ,సూర్యకమల్ జి పుత్రా, అంజనీ కుమార్ సరోగి, ల నేతృత్వంలో జరిగిన ఈ “మా భగవతి విశాల్ జాగరణ్“ ను జమ్మూ – కాట్రా లోని మాత వైష్ణవ దేవి మందిర్ పూజారి లోకేష్ జి మహారాజ్ ప్రత్యేక పూజలు జరిపి ప్రారంభించారు. వేలాదిమంది భక్తులు పాల్గొని తల్లి భగవతి ఆస్థానంలో అఖండ జ్యోతి, మహాసభ, అతీంద్రియ దర్శనం, భజన గంగా, మాత నిధి, తారా రాణి కథ, ఆర్తి, మహా ప్రసాదం, ఖజానా వంటివి స్వీకరించారు. జోధ్‌పూర్ కు చెందిన ప్రముఖ జాతీయవాద గాయకుడు ఛోటూ సింగ్ రావ్నా న్యూఢిల్లీ కు చెందిన ప్రముఖ భజన గాయకుడు సుమిత్ సైని, హైదరాబాద్‌కు చెందిన గాయకుడూ భజన సామ్రాట్ మురారి దహిమా ఉత్సాహభరితమైన భక్తి వాతావరణంలో మాతా భగవతి ని స్తుతిస్తూ పాడిన భజనలు మరియు కీర్తనలు భక్తులను ఆధ్యాత్మిక అనుభూతిలో ముంచ్చేతాయి. ఈ కార్యక్రమంలో జాంబాగ్ మాజీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, రాజస్థాన్ ప్రగతి సమాజ్ ప్రధాన కార్యదర్శి గోవింద్ నారాయణ్ రాతి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కరోడీమల్ నర్సింగపూరియా తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ సహాయం

**● చెక్కులను పంపిణీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొర్రూరు ప్రతినిధి, మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** పేదింటి వారికి ఎంఆర్ఎఫ్ సహాయం పేదలకు ఎంతో వరమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదివారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 44,పట్టణానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ.20,20,500 లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. నిరుపేదల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అందిస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేదల ఇబ్బందులు గుర్తించి సీఎంఆర్ఎఫ్ సాయం తక్షణ మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధె లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ప్రకటించారు. పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆర్‌జికే అంబేద్కర్ సెంటర్లో విశ్వ జ్ఞానులకు పూల మాలలు

**ఆడపిల్లలు 100% చదువాలి**

**రాజ్యాంగం ద్వారా హక్కులు తెల్సుకోవాలి బాధ్యతగా ఉండాలి**

**ముఖ్య అతిథి : వి రేణుక (రిటైర్డ్ హెడ్మాస్టర్)**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మార్చి 22(పిడబ్ల్యూ న్యూస్)** : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ దమ్మాయి గూడ డివిజన్ లోని అర్జీకే అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఉల్లి సురేష్ సభ అధ్యక్షతన జరిగే మహానుభావులకు ప్రతి ఆదివారం జరిగే పూల మాల కార్యక్రమనికి 8వ వారం జ్ఞానమల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి రేణుక రిటైర్డ్ హెడ్మాస్టర్,B.A (సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ M.A సోషియాలజీ ఓయూ M.A ఫిజియాలజీ, ఓయూ B.Ed కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ దుర్గాబాయి దేశ్ముఖ ఓయూ M.ED కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ మాసబ్ ట్యాంక్ ఓ యు ) హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ లకు పూల మాల వేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి మనిషికి తన సొంత తెలివి ఉండాలి అన్నారు అందుకు ఒక ఉదాహరణ చెపుతాను నా వివాహం తరువాత నేను మా సార్ తో చదువు పై నా అభిప్రాయం చెప్పను అందుకు అయన వెంటనే ఒప్పుకొని నన్ను ప్రొచాహించారు నేను వయసు రీత్యా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా చదువు కొని నాలుగు డిగ్రీలు సాధించా నేను ప్రభుత్వ పాఠశాల నుండి ప్రధాన ఉపాధ్యాయురాలుగా పదవి విరమణ చేశాను నన్ను ప్రొచాహించడానికి కారణం మా అత్తవారి ఇంటినుండి అందరు చదువుకున్నారే మనం తప్పకుండ చేయాల్సిన పని అందరు చదువు కోవాలి ఆడపిల్లలు 100% చదవాలి రేపు వారి భవిషత్తు అద్భుతంగా ఉంటది నిజానికి మనకు అంబేద్కర్ ఇచ్చిన హక్కులు తెలువదు తెల్సుకోవాలి బాధ్యత గా ఉండాలి అది భారత రాజ్యాంగం చదువుతే నే తెలుస్తుంది అని అన్నారు నిజానికి తల్లి తండ్రులు జన్మను మాత్రమే ఇచ్చారు బ్రతుకంత బాబా సాహెబ్ ఇచ్చారు దానికి ఆయన కుటుంబ త్యాగం మనం ఆ త్యాగానికి ఋణం తీర్చు కోలేము కేవలం అయన మార్గంలో నడుస్తే తప్ప అది మనకోసమే అని అన్నారు. అనంతరం ఈగ శ్వేత మేడ్చల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, బి బ్లాక్ అధ్యక్షురాలు ఈ నాటి ముఖ్య అతిధి కి శల్వాతో సత్కరించారు ఈ కార్యక్రమం లో బెంగుళూరు ప్రసాద్ అంబేద్కర్ భావజాలం,రేణుక సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు మంగళ పూరి వెంకటేష్, రాజివ్ గృహ కల్ప కాలనీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పోతారాజు రాములు,అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షురాలు పాడుగుల రూప చంద్రమౌళి,వర్కింగ్ ప్రసిడెంట్ పాముల రంగయ్య,సహాయ కార్యదర్శి ముద్దసాని నరేష్, కన్నయ్య సంయుక్త కార్యదర్శి నామాడి రాజు, గాదె రామకృష్ణ, నాగరాజు, బయ్యా గౌతమ్, సలహాదారులు రాజకుమార్, జగన్ నాద్, ఎం ఎ, కాధర్ బాయ్,జిమ్ వెంకట్, ఎల్లయ్య, కాంతి బాబురావు, కె, రామ్ గోపాల్, బి, మల్లేశం, ఎస్, సంపత్,కొమురయ్య, శ్రీనివాస్, నాగేశ్వరావు, పాడుగుల చంద్రమౌళి (స్వేరో )ఆర్ జి కె డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,అంబేద్కర్ సంఘం సభ్యులు,డబుల్ బెడ్ రూమ్, ఆర్ జి కె కాలనీ వాసులు పాల్గొన్నారు.



# నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి: మంత్రి సీతక్క



**ములుగు జిల్లా, మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు మండలం ఇంచర్ల గట్టమ్మ వద్ద పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రామప్ప ప్రాంత సుస్థిర పర్యాటక సర్క్యూట్ లో భాగంగా నిర్మిస్తున్న టూరిజం విలేజ్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క టూరిజం విలేజ్ నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా నాణ్యత ప్రమాణాల విషయంలో నిరంతరం అధికారులు తనిఖీ చేస్తూ పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి నిర్మాణ పనులలో గుత్తేదారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, ఇంచర్ల సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి

**ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**మహిళలు వ్యాపారాలు చేసుకోవడానికి సువర్ణ అవకాశాలు**

**నీటి వృధాతో మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం: మంత్రి సీతక్క**










**ములుగు జిల్లా, మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామ అభివృద్ధిలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మహిళలు వ్యాపారాలు చేసుకోవడానికి సువర్ణ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, నీటి వృధాతో మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం గోవిందరావు పేట మండలం పస్రా గ్రామం లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా రోడ్స్, డ్రైనేజీలు పరిశుభ్రత కార్యక్రమంలో, ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జల మహోత్సవం ర్యాలీ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నీటిని వృధా చేస్తే మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని అవసరం మేరకు మాత్రమే నీటిని ఉపయోగించుకోవాలని భూగర్భ జలాలను పెంపొందించుకోవడం కోసం ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలను, ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చెరువులను కాపాడుకుంటూనే అడవులను సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వ్యర్థాలను చెత్తను విచ్చలవిడిగా రహదారుల పైన పరిసర ప్రాంతాలలో వేయకుండా ప్రత్యేకంగా చెత్త కుండీలను ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం గ్రామ పరిశుభ్రత లో కీలకపాత్ర పోషిస్తుంటారని వారందరిని చిన్న చూపుతో చూడకుండా గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళా సంఘాల సభ్యులకు రుణాలను అందించి వివిధ వ్యాపారాలలో ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడానికి, పాఠశాల విద్యార్థులకు కూడా పాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.పాల కొరత సమస్య తీర్చడం కోసం మహిళా సంఘాల సభ్యులు గేదెల పెంపకం పై ప్రత్యేక దృష్టి సాధించాలని దీని ద్వారా పాల సమస్య తీయడంతో పాటు వారికి ఆర్థిక ప్రయోజనాలు కూడా చేకూరతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డు కలిగిన వారు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇందిరమ్మ బీమా పాలసీ ద్వారా ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుందని, రేషన్ కార్డు పొందని నిరుపేదలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రామాలలో కుల మతాలకు అతీతంగా గ్రామస్తులందరూ ఒకే చోట చేరి పండుగ జరుపుకోవడానికి గ్రామ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుందని ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావడం జరుగుతుందని వారు కూడా గ్రామ అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు, సలహాలు సూచనలు అందిస్తారని గ్రామస్తులు కలిసి మేలిసి పండగ నిర్వహించుకోవాలని, ఆత్మీయ సమ్మేళనం తరహాలో గ్రామ పెద్దలను సన్మానించడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో విజయవంతంగా పారిశుధ్య పనులను నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రత పనులు నిర్వహించి పెండింగ్ ఫైల్స్ సమస్యను పరిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్చ్ 12వ తేదీన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పారిశుధ్యం, నీటిని పొదుపు పలు అంశాలలో కూడా ప్రజాప్రతినిధులు శ్రద్ధ కనపర్చాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ స్వచ్ఛత విషయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల లో పారిశుద్ధ్యం కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సమస్య లేదని, ఏప్రిల్, మే నెలలో గ్రామాల తో పాటు గిరిజన హ్యాబిటేషన్లలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలలో భాగంగా గ్రామాలకు సమీపంలోని బావుల నుండి నీటిని ట్యాంకుల ద్వారా నీటిని పంపిణీ చేయడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు. అటవీ ప్రాంతాలలో ఉండే గిరిజన హ్యాబిటేషన్లలో కూడా ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటిని పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని అవసరమైన చోట బబుల్ క్యాన్స్ తో కూడా నీటిని అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు.నీటి పొదుపు పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు. మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక లతో కలిసి పంచాయతీ పారిశుద్ధ కార్మికులను శాలువతో సత్కరించారు. అనంతరం జల మహోత్సవం ప్రతిజ్ఞ చేసి గ్రామపంచాయతీ కార్యాలయం ఝాన్సీ కిరాణం నుంచి సినిమా హాల్ ముందు నుంచి అటవీ శాఖ కార్యాలయం వరకు జల మహోత్సవం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి కే వెంకటయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మాణిక్యరావు, డిప్యూటీ ఈ ఈ సునీత, పసర సర్పంచ్ సుమలత, ఎంపీఓ సుమలత, కార్యదర్శి శరత్, స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణ కోసం నడుంబిగించాలి...

**- నీటి ఎద్దడి శాశ్వత నివారణ చర్యలు ప్రజల చేతుల్లో నే...**

**- వర్షపు నీరును ఒడిసి పట్టండి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు చేయండి.**

**- నగర మేయర్ కొలగని శ్రీనివాస్**






**కరీంనగర్,మార్చ్22(పీసీడబ్ల్యూ న్యూస్):** వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితులు ఉన్నాయని, జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, నీటి ఎద్దడి శాశ్వత నివారణ జల సంరక్షణతోనే సాధ్యమని, నీటిని సంరక్షించే బాధ్యత ప్రజల చేతుల్లోనే ఉందని నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక వైశ్య భవన్ లో మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ముందుగా సుజలాం సుఫలాం అనే గోడ ప్రతులని ఆవిష్కరించి మాట్లాడారు . ఎండాకాలం త్రాగునీరు లేక ఎంతో మందిప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వాన నీరు వృధాగా పోతున్న దానిని ఒడిసిపట్టుకోవాలనే ఆలోచన చేయకపోవడంతోనే, నేడు ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. నగరం లో ప్రతి ఒక్కరు తమ ఇంటిలో కచ్చితంగా ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకోవాలని అన్నారు.వ్యవసాయ భూముల్లో కూడా ఇంకుడు గుంతలు ఉంటే సాగునీరుకు ఇబ్బందులు ఉండమన్నారు. మానేరు పర్యావరణ సమితి అధ్యక్షులు తోట లక్ష్మణ రావు మాట్లాడుతూ పొలాలలో ఎండిపోయిన బోరు భావి చుట్టు ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవచ్చునని, గుట్టల చుట్టు, బీడు భూముల చుట్టు కాంటూరు కంధకాలు త్రావ్వుకోవాలని, ప్రతి గ్రామం లో వాగుకు అడ్డంగా వాటర్ షెడ్ ప్రాజెక్ట్ నిర్మాణం చేసుకోవటం వలన భూగర్భ జలాలు పెరిగి నీటి కొరత తీరు తుందని అన్నారు. సర్వో దయ అధ్యక్షులు పెద్ది లక్ష్మీనారాయణ మాట్లాడు తూ కలుషిత నీరు త్రాగడం వలన లక్షలాది మంది ప్రజలు రోగాల భారిన పడుతున్నారని ,చాలా మంది చిన్న పిల్లలు చనిపోతున్నారని ,జలవనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో66 వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, మానేరు పర్యావరణ సమితి బాధ్యులు గంజి స్వరాజ్యబాబు, సామ నారాయణ, కొమురవెల్లి వెంకటేశం, గంగిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అల్లిపల్లికి పాదయాత్ర

**● క్రీస్తు శ్రమలను స్మరిస్తూ కాలి నడకన కదిలిన రోమన్ క్యాథలిక్ సంఘస్తులు ● విచారణ గురువులు రెవ" ఫాదర్ కృప చారి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు.**







**సత్తుపల్లి, మార్చి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** క్రీస్తు శ్రమలను పురస్కరించుకొని క్రైస్తవ భక్తులు ఫిబ్రవరి నెలలో ప్రారంభించి 40 రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తారు. ప్రపంచమంతా జరుపుకునే గుడ్ ఫ్రైడే క్రీస్తు శ్రమల కాలాన్ని పురస్కరించుకొని దానికి ముందస్తుగా సత్తుపల్లి మౌంట్ కార్మెల్ చర్చ్ ఆధ్వర్యంలో అల్లిపల్లి మరియమాత సన్నిధికి క్రైస్తవ భక్తులు కాలినడకన పాదయాత్ర నిర్వహించారు. దారి పొడవునా భక్తి గీతాలు ఆలపిస్తూ జపమాల చదువుతూ కదిలారు. సుమారు 30 కిలోమీటర్లు సాగిన పాదయాత్రలో వృద్ధులు సైతం పాల్గొనడం విశేషం. అల్లిపల్లి కొండపై రెవ" ఫాదర్ మనోజ్, రెవ" ఫాదర్ మ్యారియో , రెవ"ఫాదర్ కృపాచారి, సహాయక గురువులు రెవ" ఫాదర్ జార్నేష్ దివ్య బలి పూజ నిర్వహించి భక్తులకు ఆశీర్వాదం అందజేశారు. అనంతరం కిష్టాపురం గ్రామ సంఘస్తులు పాదయాత్ర నిర్వహించి అల్లిపల్లి చేరిన భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రోమన్ క్యాథలిక్ సంఘస్తులు, ఇతర సంఘాల క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేటలో వెలగని స్ట్రీట్ లైట్లు ఐమాక్స్ లైట్లు ను అధికారులు పరిశీలించండి: మహమ్మద్ అజార్

**చీకటి పడితే భయాందోళనలో మహిళలు చిన్నారులు వృద్ధులు**

**అంబర్ పేట పోలీస్ లైన్‌లో వెలగని వీధి లైట్లు, చీకటి పడితే ప్రమాదాలు దొంగతనాలు**

**అధికారులు తక్షణమే అంబర్ పేటలో వీధిలైట్ల మరమ్మతులు చేపట్టండి**



**అంబర్ పేట మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రంజాన్ మాసం సందర్భంగా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తాత్కాలిక లైట్లు, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ సిబ్బంది తొలగించడం ప్రారంభించారు.అంబర్‌పేట్ పరిధిలో ఇప్పటికే చాలా స్ట్రీట్ లైట్లు మరియు ఐ-మాస్ లైట్లు పనిచేయకపోవడం వల్ల, ఈ లైట్ల తొలగింపు తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారి, ఈ ప్రాంతం మొత్తం చీకటితో ఉంటుందని లైట్లను తొలగించవద్దని బిఆర్ఎస్ పార్టీ అంబర్ పేట నియోజకవర్గం సీనియర్ నాయకులు మహమ్మద్ అజార్ అన్నారు.ప్రస్తుతం అంబర్‌పేట్‌లోని పలు కాలనీలు, ముఖ్య రహదారులు మరియు అంతర్గత వీధుల్లో స్ట్రీట్ లైట్లు సరిగా పనిచేయకపోవడం ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుందని, రాత్రి సమయంలో చీకటి కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు చిన్నారులు రాత్రి వేళలో బయటకు పనిమీద వెళ్లాలంటే భయాందోళనలకు గురవుతున్నారని చీకటి కారణంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంటుందని, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో వీధి లైట్లు కీలక పాత్ర పోషిస్తాయని,ఇలాంటి పరిస్థితుల్లో జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ విభాగం నిర్లక్ష్యం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుందని,అందువల్ల జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ అధికారులు వెంటనే స్పందించి, అంబర్‌పేట్ పరిధిలో పనిచేయని అన్ని స్ట్రీట్ లైట్లు మరియు ఐ-మాస్ లైట్లను పరిశీలించి, తక్షణమే మరమ్మత్తు చేసి, ప్రాంతంలో పూర్తి స్థాయిలో వెలుగులు పునరుద్ధరించా లని అధికారులను కోరుచున్నాము, ఇకపై ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకొని, స్ట్రీట్ లైట్ల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మహమ్మద్ అజార్ తెలిపారు.

# నిర్మల్ జిల్లాలో యువకుడి సేవలకు ప్రశంసలు..





**నిర్మల్ మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** నిర్మల్ జిల్లా, లోకేశ్వరం మండలం పరిధిలోని ధర్మగడ్డ గ్రామానికి చెందిన సాయి కుమార్ తన కృషితో స్థానికంగా మంచి గుర్తింపు పొందుతున్నాడు. విద్యా రంగం మరియు సామాజిక కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాడు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ, తాను సామాజిక సేవలో భాగంగా తన వంతు కృషి కొనసాగిస్తున్నానని తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం కల్పించేందుకు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు.సాయి కుమార్ చేస్తున్న సేవలను గ్రామ ప్రజలు అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# అదృష్టం వరించింది ఏకగ్రీవంగా అధ్యక్ష పదవి దక్కించుకున్నాడు





**తొర్రూరు ప్రతినిధి,మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తురూ గ్రామానికి చెందిన శింగరం కిరణ్ కుమార్ గంగపుత్ర సంఘం మత్స్య పారిశ్రామిక సొసైటీ కి మండల కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గంగపుత్ర సంఘం మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు పిల్లి నాగరాజు ,చుక్కల వెంకన్న అధ్యక్షతన నూతన మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది . అధ్యక్షునిగా శింగరం కిరణ్ కుమార్, కార్యదర్శిగా గంగాధరి ఏకాంబరం ఉపాధ్యక్షులుగా పెద్ద పెల్లి రాంబాబు, కోశాధికారిగా పిల్లి విజయ్ , సింగారం సతీష్ ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ ఎన్నికకు ముఖ్య అతిథులుగా మాజీ సొసైటీ అధ్యక్షులు సింగరం కుమార్, సింగారం శ్రీనివాస్, చుక్కల సాంబయ్య సంఘం అధ్యక్షులు పిల్లి వెంకన్న, సింగారం చందర్, పిల్లి ఐలయ్య, సింగరం రమేష్, చుక్కల కాశీం, కోరు పెల్లి రమేష్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా మండల అధ్యక్షునిగా ఎన్నికైన సింగర్ కిరణ్ కుమార్ ప్రసంగిస్తూ అధ్యక్ష పదవిని ఇచ్చిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ పదవిని అందరికీ మేలు చేసే విధంగా చూస్తానని కట్టుబాట్లకు పూర్తిగా కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు నాతోపాటు ఎన్నికైన మిగతా వారందరికీ అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించుకునే విధంగా ఎలాంటి తప్పప్పులకు తావు లేకుండా చూస్తానని మాట ఇచ్చారు.

# అన్నంపల్లి గ్రామంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం

## ● భూక్య జంపన్న సేవలకు ప్రజల ప్రశంసలు





**ములుగు జిల్లా,మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా అన్నంపల్లి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో, శారద హాస్పిటల్ సహకారంతో డాక్టర్ ప్రశాంత్ గారి నేత్రత్వంలో డాక్టర్ ల బృందం డాక్టర్ రవళి గారు, నవీన్ గారు, చందన గారు స్టాఫ్ నర్స్, పవన్ గారు,నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరం గ్రామంలో విశేష స్పందనను రాబట్టింది. ఈ శిబిరంలో సుమారు 240 మంది గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలను పొందారు. బీపీ, షుగర్ తదితర పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు పరిమితంగా ఉండటంతో ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేసింది. ఈ కార్యక్రమం ద్వారా భూక్య జంపన్న మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. పదవి లేకపోయినా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ముందుండి సేవలు అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామస్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ స్వయంగా శిబిరం నిర్వహించడం ఆయన ప్రజల పట్ల ఉన్న కట్టుబాటును వెల్లడిస్తోంది. గ్రామస్తులు మాట్లాడుతూ, తమ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఇదే తొలిసారి అని, భూక్య జంపన్నలాంటి నాయకులు ఉంటే గ్రామాల అభివృద్ధి సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ఉచితంగా మందులు అందించడం, వైద్యుల సేవలను అందుబాటులోకి తీసుకురావడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే వేలాది మందికి సహాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ గ్రామానికి వెళ్లి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. మొత్తానికి, ఈ వైద్య శిబిరం ద్వారా భూక్య జంపన్న ప్రజానాయకుడిగా మరోసారి తన ముద్రను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జంపన్న గారితో పాటు రాజ్ కుమార్ గారు,భూక్య కళ్యాణ్ నాయక్ గారు, సతీష్ గారు, స్వామి గారు, అఖిల్ గారు, పోరిక బాలు గారు,మంగు గారు, గణేష్ గారు, పోరిక వంశీ గారు శిరీష్ గారు గ్రామ పెద్దలు యువకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**చిట్యాల మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు చిట్యాల మండల కేంద్రాలలోని రైతు వేదిక, ఎమ్.ఆర్.సి భవనం,ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిట్యాల మండలంలో 63 మంది లబ్ధిదారులకు 18,23,000/- విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని,అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం ప్రజల పక్కనే నిలుస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చర్యలు తీసుకుంటామని,ఎవ్వరూ నష్టపోకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

# తాడ్వాయిలో ఆదివాసి నాయకుల అరెస్టు ఉద్రిక్తత

## ● అక్రమ నిర్బంధాలపై తుడుందెబ్బ తీవ్ర ఖండన

**తాడ్వాయి, మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలో ఆదివాసి నాయకుల అరెస్టు ఉద్రిక్తతకు దారితీసింది. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఏర్పాటు కోసం బయలుదేరిన జాతీయ, రాష్ట్ర నాయకులను తాడ్వాయి పోలీసులు అదుపులోకి తీసుకోవడం వివాదాస్పదంగా మారింది. నాయకుల అరెస్టుపై ఆగ్రహంజాతీయ ఉపాధ్యక్షుడు పొడెం బాబు, రాష్ట్ర అధ్యక్షుడు మహిపతి అరుణ్ కుమార్, రాష్ట్ర ఆదివాసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు కొప్పుల రవి, గాయకుడు మధును తాడ్వాయి మండల కేంద్రంలో పోలీసులు అరెస్టు చేసినట్లు తుడుందెబ్బ నేతలు తెలిపారు. ఈ చర్య ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు మండిపడ్డారు. హక్కుల పరిరక్షణకు అడ్డంకి? ఆదివాసి అస్తిత్వాన్ని కాపాడడం, వారి హక్కులను పరిరక్షించేందుకు జిల్లా కమిటీ ఏర్పాటు కోసం వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం ఆదివాసి హక్కులను హరించిందని తుడుందెబ్బ విమర్శించింది. వెంటనే విడుదల చేయాలన్న డిమాండ్అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం కోటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వంక నరేష్, కురుసం రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూరగట్ల లక్ష్మణ్ రావు, డివిజన్ ఉపాధ్యక్షులు కొప్పుల జగన్నాధ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గౌరబోయిన మోహన్ రావు, మండల అధ్యక్షుడు



మోకాళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు

## ● షాపు ముందు యజమాని సీసీ కెమెరా ఏర్పాటు చేయాలి: ఎస్ఐ సతీష్





**చిట్యాల మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని కిరాణా షాపు యజమానులతో ఎస్ఐ పోచంపల్లి సతీష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన షాపు యజమానులకు పలు కీలక సూచనలు మరియు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువకులకు ఎట్టి పరిస్థితుల్లోనూ గుట్కా, సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని ఎస్ఐ కఠినంగా ఆదేశించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి మైనర్లకు మత్తు పదార్థాలు లేదా పొగాకు ఉత్పత్తులు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీసీ కెమెరాల ఏర్పాటు: ప్రతి కిరాణా షాపు యజమాని తమ షాపు వద్ద మరియు షాపు పరిసర ప్రాంతాలు కవర్ అయ్యేలా విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇది నేరాల నియంత్రణకు మరియు షాపుల భద్రతకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు మరియు యువతను వ్యసనాలకు దూరంగా ఉంచడానికి వ్యాపారస్తులందరూ పోలీసు వారికి సహకరించాలని ఎస్ఐ సతీష్ కోరారు.

# రంజాన్ ముగిసిన రెండవ రోజు పరిస్థితి..

**కరీంనగర్ టౌన్ మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రమాజాన్ మాసం ముగిసిన రెండవ రోజు నుండి పొద్దుటే సహరీ, నమాజులకు నిద్ర లేపిన గడియారపు అలారాలు మూగబోతుంటాయి, జనాలతో కళకళలాడిన మసీదులు మళ్లా వెల వెల బోతుంటాయి. చెడు తలంపులను, చెడు మాటలను నియంత్రించుకుంటూ.. అబద్ధమాడకుండా నోటిని, చెడు చూడకుండా కంటిని కాపాడుకుంటూ నైతికంగా, శాంతియుతంగా నెలంతా గడిపి రమజానైపోయిన రెండవ రోజు నుండి ఆ పవిత్ర వాతావరణం నుండి చాలా మంది బయటకు వచ్చి జైలు నుండి బయటకు వచ్చిన వ్యక్తిలా మరలా రోటిన్ లైఫ్ మొదలెడుతుంటారు. రమజాన్ నెలంటే కేవలం పుణ్యాలు సంపాదించుకునే నెల మాత్రమే కాదు ఖురాన్ కోరుకునే ఉత్తమోత్తమ వ్యక్తిత్వ నిర్మాణం పెంపొందించటమే రమజాన్ నెల ఉపవాసాల లక్ష్యం. సృష్టికర్త అయిన దేవుడు మనిషి చేసే ప్రతీ మంచీ చెడు పనులపై గట్టి నిఘా పెట్టి ఉన్నాడన్న విషయాన్ని మేల్కొల్పటమే ఉపవాసాల ఉద్దేశం. నెలంతా ఉపవాసాలున్నప్పటికీ ఒకవేళ ఈ స్పృహ గనుక జాగృతం అవ్వకపోతే అలాంటి ఉపవాసాలు దేవుని దృష్టిలో కేవలం లంఖణాలతో సమానం. అలా ఆకలిదప్పులతో ఉండటం అల్లాహ్ కు కూడా అనవసరం. కాబట్టి రమజాన్ రెండవరోజు నుండి వచ్చే సంవత్సరం రమజాన్ వరకు ఈ స్పృహతో నడుచుకున్నప్పుడే నెలంతా ఉపవాసాలు పాటించినదానికి సార్థకత లభిస్తుంది. తగిన పుణ్యం కూడా వస్తుంది. ఉపవాసాల నెల రమజాన్ పండుగతో ముగిసినప్పటికీ.. ఉపవాసాల నెలలో అందరూ పాటించిన ఖురాన్ కోరుకునే ఉత్తమ వ్యక్తిత్వ విలువల్ని కొనసాగించటం అన్న ప్రక్రియ మటుకు ప్రారంభమయ్యేది రమజానైపోయిన రెండవరోజు నుండే! కాబట్టి రమజానైపోయిన రెండవరోజు నుండి మళ్లా రమజాన్ వరకు ఉపవాసాలు ఉండకపోయిన ప్పటికీ.. ఆ ముప్పై రోజులు పొందిన తర్ఫీదును కంటిన్యూ చెయ్యాల్సిందే. ఖురాన్ కోరుకునే ఉత్తమ వ్యక్తిత్వ నిర్మాణం కొరకు పాటుపడుతూ, ఉపవాసాల లక్ష్యాన్ని నెరవేర్చాల్సిందే. ముఫ్తి మహమ్మద్ ఖియాస్



మొహియుద్దీన్ మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ అధ్యక్షుడు.. హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ.. ప్రిన్సిపాల్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి కరీంనగర్.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: చిట్యాల ఎస్ఐ సతీష్



**చిట్యాల మార్చి 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల పరిధిలోని ఒడితల గ్రామంలో ప్రజల భద్రత, నేరాల నియంత్రణే లక్ష్యంగా చిట్యాల ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు శాంతి భద్రతలు మరియు సామాజిక అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. **సిసిటివి కెమెరాల ఆవశ్యకత:** గ్రామాల్లో నేరాల నివారణకు, దొంగతనాల అదుపునకు సిసిటివి కెమెరాలు మూడవ కన్నులా పనిచేస్తాయని ఎస్ఐ తెలిపారు. ప్రతి వీధిలో, ముఖ్య కూడళ్లలో కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీనివల్ల నేరస్తులను త్వరగా పట్టుకోవచ్చని ఆయన గ్రామస్తులకు వివరించారు. **సైబర్ నేరాల పట్ల అప్రమత్తత:** నేటి డిజిటల్ యుగంలో అమాయక ప్రజలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. ఏదైనా మోసం జరిగితే వెంటనే '1930' నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. **రోడ్డు భద్రత - మైనర్ డ్రైవింగ్:** మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, రోడ్డు నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని తెలిపారు. **గంజాయి, గుడుంబా రహిత** గ్రామంలో గంజాయి విక్రయాలు లేదా గుడుంబా తయారీ వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. **పాల్గొన్న వారు:** ఈ కార్యక్రమంలో ఒడితల సర్పంచ్ భగవాన్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుళ్లు సందీప్, లాల్ సింగ్, రంజిత్ మరియు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా కంది రాధా నియామకం

- సంఘ అభివృద్ధికై పాటుపడతా...
- మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ముందుండాలి






**అంబర్ పేట మార్చి22 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గం పటేల్ నగర్ ప్రాంతానికి చెందిన కంది రాధా ను ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర మహిళా వింగ్ అధ్యక్షురాలు కాసోజు శంకరమ్మ నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కంది రాధ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి పాటుపడతానని మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే మన హక్కులను మనం సాధించుకోగలుగుతామని, రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర మహిళా వింగ్ ఉపాధ్యక్షురాలు నమ్మోజు నాగలక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఈ సందర్భంగా అన్నారు. నా నియామకానికి సహకరించిన జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ విశ్వకర్మ, జాతీయ మహిళా వింగ్ అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సుమన, సెక్రటరీ పద్మావతి జాతీయ గౌరవాధ్యక్షులు జగదీషన్ ఆచారి, లక్ష్మీ నరసింహా సేనా చారి శ్రీశైలం శ్రీనివాస్ చారి, సునీల్ చారి,కే స్వాతి జాయింట్ సెక్రెటరీ,ఎస్ సునీత రాష్ట్ర ప్రచార కార్యదర్శి,జి మాధవి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు ఉమెన్ వింగ్ సభ్యులకు అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు.

# ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో యావత్తు జైలు ఖైదీలకు చికెన్ బిర్యానీ పంపిణీ

- రంజాన్ సందర్భంగా 21ఏండ్లుగా పంపిణీ చేస్తున్న ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్




**కరీంనగర్ టౌన్ మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పురస్కరించుకొని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా కుల మతాలకతీతంగా జిల్లా జైలులోని యావత్తు ఖైదీలు అందరికీ రంజాన్ దావత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2005 సంవత్సరం నుండి నిరంతరంగా ఇప్పటివరకు ప్రతి రంజాన్ పర్వదినాన ఖైదీలకు చికెన్ బిర్యానీ, షీర్ ఖుర్మా సెమియా పాయసాన్ని గులాం అహ్మద్ హుస్సేన్ అందిస్తున్నారు. కరీంనగర్ జైలులో ఉన్న సుమారు 320 మంది పురుష మరియు మహిళా ఖైదీలు, అలాగే 80 మంది పోలీస్ సిబ్బందికి కలిసి మొత్తం 400 మందికి చికెన్ బిర్యానీ స్వీట్స్ వితరణ గావించారు. ఈ సందర్భంగా సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేలా.. "హిందూ ముస్లిం భాయ్ భాయ్" అనే నినాదాన్ని బలోపేతం చేసేందుకు గత 20ఏండ్లుగా గులాం అహ్మద్ కృషి చేస్తున్నారు. మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో ఈ సేవా కార్యక్రమం సమాజానికి స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, ఆదర్శంగా నిలుస్తూ, మానవతా విలువలను ప్రతిబింబిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి శ్రీనివాస్ అన్నిమల్ల సురేష్ రొండి అరుణ్ కుమార్ షేక్ రఫీ ముజాహిద్ అఫ్జల్ బీయాబానీ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య కోసం ఎమ్మెల్యేకి వినతి



**చిట్యాల,మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య గారి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారికి గ్రామంలో ఉన్న నీటి సమస్య గురించి వివరంగా తెలియజేస్తూ మామిడికుంట చెరువు నుండి పోలీస్ స్టేషన్ పరిధిలోని వాటర్ ట్యాంక్ కి నీటి సరఫరా చేయడం వల్ల గ్రామపంచాయతీ పరిధిలోని చిట్యాల మరియు రామ్ నగర్ కాలనీ వాసులకు శాశ్వతంగా నీటి సమస్యను తీర్చడం జరుగుతుందని కావున సమస్యను గౌరవ ఎమ్మెల్యే గారు దృష్టి సారించి ఫండ్ రిలీజ్ చేయించి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై గౌరవ ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించడం జరిగిందని వార్డు సభ్యులు తెలిపారు.

# హెల్త్‌కార్డుల పేరిట గ్రామీణులకు టోకరా...

**కరీంనగర్ జిల్లా,మార్చి22(పీసీడబ్ల్యూ న్యూస్):** తమ వద్ద రిజిస్టర్ చేసుకుంటే ప్రైవేటు ఆసుపత్రుల్లో భారీ డిస్కౌంట్లు లభిస్తాయి అంటూ కరీంనగర్ జిల్లాలోని అనేక గ్రామాల్లో ఒక్కో వ్యక్తి నమోదుకు 50 రూపాయలు అమాయక గ్రామీణుల వద్ద అక్రమంగా వసూలు చేస్తున్న ముఠా ఉదంతం కరీంనగర్ జిల్లాలో వెలుగు చూసింది.గ్రామంలోని పెత్తందారులను మచ్చిక చేసుకొని ప్రభుత్వ కార్యక్రమాలతో ఎలాంటి సంబంధం లేని సదరు వ్యక్తులు ఏకంగా గ్రామపంచాయతీ భవనంలోనే పొద్దంతా మకాం వేసి ఒక్కో రోజుకు ఐదు వందల నుంచినుంచి 800 మందిని నమోదు చేస్తూ 25 వేల నుంచి 40 వేల వరకు వసూలు చేస్తున్నారని ఇందులో గ్రామ సర్పంచ్లకు, కార్యదర్శులకు మామూళ్లు ఇస్తూ తమ కార్యక్రమాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి గ్రామపంచాయతీ ఆవరణలోనే ఈ ముఠా ఆధార్ కార్డులతో నమోదు చేస్తూ గ్రామీణుల ఆధార్ వివరాలు ఎలా సేకరిస్తారని గ్రామపంచాయతీ ఆవరణలో అక్రమ కార్యకలాపాలకు కార్యదర్శులు సర్పంచులు ఎందుకు సహకరిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఐదు పదివేల లంచాలకు సర్పంచ్లు కార్యదర్శులు లొంగిపోవడంతో ఒక్కో రోజుకు ఆయా గ్రామాల్లో 30 నుండి 40 వేలు గ్రామీణులు కోల్పోతున్నారని అంతేకాకుండా ఆధార్ నంబర్ మరియు ఆధార్ వివరాలు కూడా ఈ ముఠా సేకరించి అక్రమ కార్యకలాపాలకు వినియోగించే అవకాశం ఉందని తెలుస్తోంది.**కంచే చేను మేసిన చందంగా గ్రామాలను కాపాడవలసిన సర్పంచులు** మామూళ్లకు ఆశపడి ఇలాంటి కార్యకలాపాలను ప్రోత్సహించడం చూసి పోలీసు అధికారులు కూడా విస్తు పోతున్నారు. ఈ ముఠా కార్యకలాపాలపై కన్నేసి ఉంచవలసిందిగా, ఎవరైనా ఫిర్యాదు చేస్తే ముఠా సభ్యులతో పాటు సర్పంచ్లను కార్యదర్శులను బాధ్యులను చేయవలసిందిగా పోలీసు ఉన్నతాధికారులు ఆదేశించడం తో ఇంటెలిజెన్స్ వర్గాలు సదరు వ్యవహారం పై ఆరా తీస్తున్నట్టు సమాచారం.

# మాది పీపుల్స్ బడ్జెట్...

- సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు
- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కు సంబంధించిన ప్రధాన అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మాది పీపుల్స్ బడ్జెట్... సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు. ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు. వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉపయోగపడే సంఖ్యలు ఇవి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో పుట్టడం మా అదృష్టం, ఈ రాష్ట్రంలో జీవించడం మా భాగ్యం అన్న భరోసాను ప్రభుత్వం కల్పిస్తుంది. బిడ్డ పుట్టినప్పటినుంచి చనిపోయే పండు ముదుసలి వరకు ప్రతి ఒక్కరికి ఏదో రకంగా ఒక ప్రభుత్వ పథకం దేశంలో ఎక్కడా లేని రీతిలో ఈ రాష్ట్రంలో అందుతుంది అన్నారు.కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం. సిపెక్ సర్వే ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా బీమా పథకం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందుబాటులోకి తీసుకువచ్చా. ఆరు రోజుల్లో మూడు రోజుల పాటు రాగిజావ మూడు రోజులపాటు మన బిడ్డలకు పాలు అందిస్తామన్నారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలంటే దేహదారుఢ్యం కావాలి అందుకు పౌష్టిక ఆహారం అవసరమని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎదిగే పిల్లలకు బలమైన ఆహారం ఇస్తే మెదడు చురుకుగా పని చేస్తుందని తెలిపారు. యుక్త వయసులో తమ కెరీర్ కు సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకునేందుకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం. మన పిల్లల పట్ల మానవీయ కోణంతో పాటు మన మానవ వనరులను సాన పట్టి వజ్రాలుగా మార్చేందుకు ఈ పథకాలు తీసుకొచ్చామన్నారు. విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇంగ్లీష్ మీడియాని ప్రోత్సహిస్తు న్నాం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడం, డైట్ చార్జీలు పెంచడం, ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, అల్పా హారం భోజనం డ్రెస్ పుస్తకాలు అన్ని ఉచితంగా అంది స్తూ వారు చదువుకున్నంత కాలం ఉచితంగా చదివిం చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం, ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 చొప్పున మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండొద్దనేదే మా ప్రభుత్వ లక్ష్యం. ఎంత త్వరగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే అంత త్వరగా బిల్లులు చెల్లిస్తాం. పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్తాం. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా ఇందులో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఈ ప్రభుత్వం మమ్ములను జాగ్రత్తగా చూసుకుంటున్న భరోసా కల్పించాం ఈ ప్రభుత్వం ఉద్యోగులను బాగా చూసుకుంటుంది. ఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఈ తరహా పథకం తీసుకొచ్చాం. ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా, 60 సంవత్సరాల వరకు పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాం. రాష్ట్రంలో అనేక రంగాలకు రాయితీలు కల్పిస్తున్నాం వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే 68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేసాం. 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా జమ చేస్తాం.ప్రపంచీకరణకు అనుగుణంగా మన బిడ్డలకు నైపుణ్యం నేర్పేందుకు స్కిల్ యూనివర్సిటీని స్థాపించాం, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పుతున్నాం. ఇంటర్ తర్వాత అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు 2000 రూపాయల స్కాలర్షిప్ అందించబోతున్నాం విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్. మన మానవ వనరులకు విదేశాల్లో అత్యధిక డిమాండ్ ఉంది. మన యువతకు ఆయా దేశాల భాష నేర్పడమే కాదు, అక్కడి రాయబార సంస్థలతో మాట్లాడి పాస్పోర్ట్ వీసా వంటివి టామ్ కామ్ ద్వారా సమన్వయం చేస్తున్నాం. హాస్టల్లో వైద్యానికి కొరత లేదు 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సహాయం అందుతుంది. ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటివరకు 30 వేల మల్టీ స్పెషాలిటీ వసతి కలిగిన బెడ్స్ ఉన్నాయి. మొత్తంగా 44,029 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బెడ్స్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. 12,720 బెడ్స్ సెకండరీ స్థాయి హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయి. టిమ్స్, నిమ్స్, తో పాటు ఉస్మానియా కొత్త బిల్డింగ్, సనత్ నగర్, ఎల్బీనగర్ వంటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ కొరితన అందుబాటులోకి తీసుకువచ్చి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక వైద్య సదుపాయాలు ఉచితంగా రాష్ట్ర ప్రజలకు అందించనున్నాం.గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి హామ్ మోడల్ ద్వారా 13,500 కోట్లు జిడిపిలో దేశంలోనే రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచేందుకు క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని తీసుకువచ్చాం. క్యూర్ ద్వారా అవుటర్ రింగ్ రోడ్డు లోపల సర్వీస్ సెంటర్ అభివృద్ధి చేస్తున్నాం, ప్యూర్ లో ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్ వరకు ఫార్మా, అగ్రి, హౌసింగ్, హెల్త్ పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం, రేర్ లో గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే ధాన్యం, పప్పులకు విలువను పెంచే పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నాం. యూపీఏ ప్రభుత్వం హయాంలో గిరిజనులకు సాగు భూములపై హక్కులు కల్పించాం. రాష్ట్రంలో వారి భూములు సాగులోకి తెచ్చేందుకు గిరిజనుల భూములు సాగులోకి తీసుకువచ్చేందుకు 100% సబ్సిడీతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకువచ్చాం. 6.70 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురాబోతున్నాం. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతాం. సన్నధాన్యం సాగుచేసిన రైతులకు బోనస్ రూపంలో రెండు సీజన్లో ఒక్కో ఎకరాకు 25 వేలు జమ అయ్యాయి వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14 వేల కోట్లు రైతుల పక్షాన ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది. రాష్ట్రంలో 29 లక్షల పంపుసెట్ల ద్వారా రైతులు ఉచితంగా విద్యుత్ సౌకర్యం పొందుతున్నారు. మన యూనివర్సిటీలను ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్లేందుకు, హార్వర్డ్ , స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలకు టీటుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తుంది. ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు, చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి 400 కోట్లు కేటాయించాం. గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించి అభివృద్ధికి 1000 కోట్లు ఖర్చు చేస్తామంటే హాస్యాస్పదంగా భావించారు కానీ నేడు బడ్జెట్లో కేటాయించి చూపం. చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి గత బడ్జెట్లో 500 కోట్లు కేటాయిస్తే 100 కోట్లు మాత్రమే వారు ఖర్చు చేశారు మిగిలిన 400 కోట్లు ఈ సంవత్సరం వారికే కేటాయించాం. మిగిలిన అన్ని యూనివర్సిటీలకు అదే స్థాయిలో నిధులు ఖర్చు చేయబోతున్నాం. యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకానికి 6000 కోట్లు కేటాయించాము. చరిత్రలో మొదటిసారి గోదావరి పుష్కరాలకు 440 కోట్లు కేటాయించాం. క్యాబినెట్ సబ్ కమిటీ వేసి పనులు ప్రారంభించాం. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నాం.**'గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం కప్పు'** పేదలకు ఉచితంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రాష్ట్రంలోని మహిళలు ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యంవారి తరఫున ప్రభుత్వం ఆర్టీసీకి విద్యుత్ సంస్థలకు ప్రతినెల బిల్లులు చెల్లిస్తుంది , కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా పేదలకు ఆర్థికంగా సహాయపడుతున్నాం. సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాం. ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేస్తాం.ఈ ప్రెస్ మీట్ లో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, కాపా మురళి కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మూడుముంతల గంగరాజు యాదవ్,పగడాల మంజుల, బుక్క కృష్ణవేణి,కిలారి అనిల్ కుమార్, గాదెల ఝాన్సీ,శ్రీలత, కాపా సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదమే ఓ శిక్ష.. హెల్మెట్‌తో ప్రాణ రక్ష..

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసిన కేకే కృష్ణ..
- మోత్కూరి జంగయ్య దశదినకర్మ రోజున కార్యక్రమం..

**షాద్ నగర్, మార్చి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రోడ్డు ప్రమాదం అనేది ఆయా కుటుంబాలకు పెద్ద శిక్ష.. అలాంటి శిక్ష భవిష్యత్తులో ఎవరికీ ఉండకూడదు.. హెల్మెట్ ద్వారా ప్రాణ రక్షణ పొందాలి.. అనే సందేశానికి తన సేవను జోడించి కాంగ్రెస్ యువ యువ నాయకుడు కేకే కృష్ణ వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కొనియాడారు. కొందుర్గు మండలం వెంకిర్యాల గ్రామంలో యువ నాయకుడు సామాజికవేత్త కేకే కృష్ణ తన మామ మోత్కూరు జంగయ్య దశదినకర్మను పురస్కరించుకొని సోమవారం గ్రామంలో 600 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ




జెడ్పిటిసి సీనియర్ నేతలు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై హెల్మెట్లను అందించారు. మొత్తం 600 మంది వాహనదారులకు ఈ హెల్మెట్లను అందజేసి అభినందనలు అందుకున్నారు కేకే కృష్ణ.**దొరకునా ఇటువంటి సేవ..: మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి..** సేవలు చేయాలన్నా, డబ్బులు ఖర్చు చేయాలన్నా ఆలోచన ఉండాలని అలాంటి ఒక చక్కని ఆలోచనతో వాహనదారుల ప్రాణ రక్షణకు నడుము బిగించిన కేకే కృష్ణ అభినందనీయుడని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి




ప్రతాపరెడ్డి అన్నారు. హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మోత్కూరు జంగయ్య లాంటి మంచి వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. అలాంటి పరిస్థితి మరో వాహనదారుడికి రాకూడదనే ఉద్దేశంతో కేకే కృష్ణ ఒక చక్కని నిర్ణయం తీసుకున్నారని అభినందించారు. ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా యువ నాయకుడుగా గుర్తింపు పొందుతున్న కేకే కృష్ణ భవిష్యత్తులోనూ ఇదే వరవడిని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ జాకారం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అక్రమ బెట్టింగ్, జూదంపై కేంద్రం ఉక్కుపాదం- 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లు బ్లాక్



అక్రమ జూదం, బెట్టింగ్‌కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టిన ప్రభుత్వం శుక్రవారం 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లను నిలిపివేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్ వంటి క్యాసినో గేమ్స్, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజ్ వేదికలు, సట్టా-మట్కా నెట్‌వర్క్‌లు, రియల్-మనీ కార్డ్ గేమ్స్‌తో అనుసంధానించి ఉన్నాయి.

ప్రభుత్వం ఇప్పటి వరకు మొత్తం 8,400 చట్టవిరుద్ధమైన వెబ్‌సైట్‌లు, యాప్‌లను నిరోధించింది. వీటిలో అత్యధికంగా సుమారు 4,900 వెబ్?సైట్?లు, యాప్?లను ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నిషేధించారు. ఈ చట్టాన్ని గతేడాది పార్లమెంట్ ఆమోదించగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో ఇది చట్టంగా మారింది. ఈ చట్టానికి 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025' అని పేరు పెట్టారు. ఆన్‌లైన్ రియల్-మనీ గేమ్‌లపై పూర్తి నిషేధాన్ని విధిస్తూనే, ఇ-స్పోర్ట్స్ అండ్ సోషల్ గేమ్‌లలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే ఈ కొత్త చట్టం ముఖ్య ఉద్దేశం. అదృష్టం, నైపుణ్యం లేదా రెండింటి కలయికతో కూడిన ఆన్‌లైన్ మనీ గేమ్?లకు అనుమతి లేదని ఈ చట్టం స్పష్టంగా పేర్కొంటుంది. అటువంటి ఆటలకు ప్రకటనలు చేయడం, ప్రోత్సహించడం లేదా మరే రూపంలోనైనా సౌకర్యాలను కల్పించడంపై కూడా నిషేధం విధించారు. బ్యాంకులు, చెల్లింపు వ్యవస్థలు ఈ కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలను ప్రాసెస్ చేయకుండా నిరోధించారు. ఐటి యాక్ట్, 2000 ప్రకారం, చట్టవిరుద్ధమైన ప్లాట్‌ఫారమ్‌లను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈఖ, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈఖలను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రెండూ విధించవచ్చు.రెండోసారి నేరం చేసినట్లయితే, కనీసం మూడేళ్ల జైలు శిక్ష (దీనిని ఐదేళ్ల వరకు పొడిగించవచ్చు), కనీసం ఒక కోటి రూపాయల జరిమానా (దీనిని రెండు కోట్ల రూపాయల వరకు పెంచవచ్చు) శిక్షగా విధించవచ్చు.

ఇటువంటి ఆటలను ప్రచారం చేస్తే, గరిష్ఠంగా రెండేళ్ల జైలు శిక్ష లేదా 50 లక్షల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.

మరోసారి నేరం రుజువైతే లేదా నేరస్తుడిగా తేలితే శిక్ష, జరిమానా రెండింటినీ మరింత పెంచవచ్చు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ఉక్కుపాదం మోపింది. చట్టవిరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తున్న సుమారు 300 ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వెబ్‌సైట్లు, మొబైల్ అప్లికేషన్లను నిషేధిస్తూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. దేశంలో యువత భవిష్యత్తును, ప్రజల ఆర్థిక భద్రతను దెబ్బతీస్తున్న ఇటువంటి ప్లాట్‌ఫారమ్‌లపై కఠిన చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రభుత్వం తాజా క్రాక్‌డౌన్ చేపట్టింది. రిపబ్లిక్ వరల్డ్ కథనం ప్రకారం.. నిషేధానికి గురైన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ సైట్లు, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్‌ను అందించే క్యాసినో యాప్‌లు, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజీలు, సట్టా, మట్కా నెట్‌వర్క్‌లతో పాటు డబ్బుతో ఆడే పేకాట, ఇతర కాసినో గేమ్స్ ఉన్నాయి

# చార్మినార్ వద్ద రోహింగ్యాలు తమ జెండా ఎగరవేశారా..?






రోహింగ్యాల గురించి సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. రోహింగ్యాలను హైదరాబాద్ చార్మినార్‌ను ముడిపెట్టి ఈ వీడియో వైరల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరల్ వీడియోలోని నిజమెంత అనే సంగతిని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా పరిశీలించాం. ఫ్యాక్ట్ చెకింగ్‌లో వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా తేలింది.రోహింగ్యాల గురించి సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. రోహింగ్యాలను హైదరాబాద్ చార్మినార్‌ను ముడిపెట్టి ఈ వీడియో వైరల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరల్ వీడియోలోని నిజమెంత అనే సంగతిని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా పరిశీలించాం. ఫ్యాక్ట్ చెకింగ్‌లో వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా తేలింది.రోహింగ్యాల అంశం మన దేశంలో ఎప్పుడూ వార్తల్లో నానుతూనే ఉంటుంది. ఇప్పుడు కూడా మరోసారి తెరపైకి వచ్చింది. రోహింగ్యా ముస్లింలు మయన్మార్‌లో శతాబ్దాలుగా నివసిస్తున్నారు. అయితే మయన్మార్‌లో వారికి సరైన గుర్తింపు లేదు. శతాబ్దాలుగా వివక్షను ఎదుర్కొంటూనే వస్తున్నారు. 1982 నుంచి వారికి మయన్మార్ పౌరసత్వం లభించలేదు. దీంతో మయన్మార్‌లో వారికి ప్రాథమిక హక్కులు, రక్షణ లభించలేదు. ఈ నేపథ్యంలో మయన్మార్ వీడి ఇతర దేశాలలో తలదాచుకోడానికి రోహింగ్యాలు ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. మయన్మార్‌లోని రఖైన్‌లో భారీ హింస తర్వాత.. 2027 ఆగస్టు నుంచి రోహింగ్యాల వలస ప్రారంభమైంది. మయన్మార్‌ను వీడి లక్షలాది మంది రోహింగ్యాలు బంగ్లాదేశ్, భారత్ సహా పొరుగు దేశాలలో ఆశ్రయం పొందుతున్నారు. మనదేశంలో సుమారుగా 40,000 మంది రోహింగ్యాలు జమ్మూ, హైదరాబాద్ , ఢిల్లీలలో ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి. అయితే వారికి ఇక్కడ ఎలాంటి పత్రాలు కూడా లేవు.


క్లెయిమ్ ఏంటీ?అయితే హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద రోహింగ్యాలు బంగ్లాదేశ్ జెండాను ప్రదర్శించారంటూ నెట్టింట వీడియో వైరల్ అవుతోంది. "హైదరాబాద్ లో రోహింగ్యాలు! ఇది ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. ఫలక్‌నుమాలోని దర్గా క్వాద్రీ చమన్ నుంచి అలియాబాద్ - శాలిబండ - మొఘల్‌పురా మీదుగా చార్మినార్ సమీపంలోని మక్కా మసీదు వరకు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ సాగింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు చిన్న చిన్న ఊరేగింపుల ద్వారా ప్రధాన ఊరేగింపులోకి చేరారు.మరోవైపు ఫ్యాక్ట్ చెకింగ్‌లో భాగంగా పాలస్తీనా జెండా కోసం గూగుల్ సెర్చ్ చేసినప్పుడు., వైరల్ వీడియోలో ఉన్న జెండా.. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో వాడిన జెండా ఒకటేనని తెలిసింది. అలాగే వైరల్ వీడియోలోని జెండాను బంగ్లాదేశ్ జెండాతో పోల్చితే, పూర్తిగా భిన్నంగా ఉంది. కావున వైరల్ వీడియె జెండా...! ఎవరేం పీకలేరు!" అంటూ ఓ వ్యక్తి జెండా ఎగరేస్తున్న వీడియో వైరల్ అవుతోంది.దీనికి తోడు మరికొన్ని పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్యాప్షన్స్ ద్వారా వైరల్ వీడియోలో ఉన్నది రోహింగ్యా ముస్లింలు అనే వాదనను నెట్టింట ప్రచారం చేస్తున్నారు.అసలు నిజమేంటి?అయితే వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా ఫ్యాక్ట్ చెకింగ్‌లో తేలింది. వైరల్ వీడియోలోని వ్యక్తి రోహింగ్యా జెండా లేదా బంగ్లాదేశ్ జెండాను ప్రదర్శించలేదు. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో పాలస్తీనా జెండాను ప్రదర్శించాడు.

ఎలా తెలిసిందంటే?వైరల్ వీడియో కీ ఫ్రేములను గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ చేసినప్పుడు .. ఆ వీడియోను షేర్ చేసిన కొన్ని సోషల్ మీడియా పోస్ట్‌లు కనిపించాయి. 'ఏష్ట్రవ శ్రీశీర్ ఎవఘ్రుఎవ శీట 90ం' అనే ౹ాతీశీఎవంంఆశీఅ, టైటిల్‌తో వీడియో పబ్లిష్ చేశారు.అలాగే 2025, ఫిబ్రవరి 15న ఫేస్‌బుక్ పోస్ట్‌లో అదే వీడియోను షేర్ చేశారు. " మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో, పాలస్తీనియన్ జెండాలు కనిపించాయి. భారతదేశ జెండాలు కనిపించలేదు. ఈ అసమానత కొన్ని విలువల గురించిన ప్రశ్నలను లేవనెత్తుతోంది అంటూ క్యాప్షన్ రాసుకొచ్చారు.హాన్స్ ఇండియాలో ప్రచురించిన కథనం ప్రకారం, మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు 2024 సెప్టెంబర్‌లో నిర్వహించారు. మర్కజీ మిలాద్ జూలూస్ కమిటీ ఓల్డ్ సిటీలో ఈ ర్యాలీ నిర్వహించింది.ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. నుమాలోని దర్గా క్వాద్రీ చమన్ నుంచి అలియాబాద్ - శాలిబండ - మొఘల్‌పురా మీదుగా చార్మినార్ సమీపంలోని మక్కా మసీదు వరకు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ సాగింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు చిన్న చిన్న ఊరేగింపుల ద్వారా ప్రధాన ఊరేగింపులోకి చేరారు.ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు.

మరోవైపు ఫ్యాక్ట్ చెకింగ్‌లో భాగంగా పాలస్తీనా జెండా కోసం గూగుల్ సెర్చ్ చేసినప్పుడు., వైరల్ వీడియోలో ఉన్న జెండా.. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో వాడిన జెండా ఒకటేనని తెలిసింది. అలాగే వైరల్ వీడియోలోని జెండాను బంగ్లాదేశ్ జెండాతో పోల్చితే, పూర్తిగా భిన్నంగా ఉంది. కావున వైరల్ వీడియోలో రోహింగ్యాలు బంగ్లాదేశ్ జెండాను ఎగురవేశారనే వాదన తప్పుదోవ పట్టించేది. ఆ వ్యక్తి ఊపిన జెండా పాలస్తీనా జెండా అని రోహింగ్యాలకు చెందినది కాదని తేలింది.

దీని ప్రకారం హైదరాబాద్‌లోని చార్మినార్ దగ్గర రోహింగ్యా వర్గానికి చెందిన వ్యక్తులు బంగ్లాదేశ్ జెండాను ఊపారన్న వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేది. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో పాల్గొన్న వ్యక్తి పాలస్తీనా జెండాను ప్రదర్శిస్తే.. దానిని రోహింగ్యాల జెండా అంటూ తప్పుదోవ పట్టిస్తున్నారని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా ధ్రువీకరిస్తున్నాం.

# ఫటాఫట్ బ్రేక్‌ఫాస్ట్



ఉరుకులు పరుగుల జీవితంలో చాలామంది చేసే అతిపెద్ద పొరపాటు బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం. రాత్రంతా ఖాళీ కడుపుతో ఉన్న మన శరీరానికి ఉదయం పూట సరైన పోషకాలు అందడం ఎంతో అవసరం. ముఖ్యంగా ప్రొటీన్ అధికంగా ఉండే అల్పాహారం తీసుకోవడం వల్ల కండరాల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, రోజంతా ఉత్సాహంగా పని చేయడానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. కానీ, బ్రేక్‌ఫాస్ట్ తయారీకి టైమ్ వేస్ట్ అని చాలామంది బ్రంచ్‌కు మొగ్గు చూపుతున్నారు. కానీ, పదకొండు కొట్టే దాకా కడుపు మాడ్చుకోవం సరికాదని ఆహార నిపుణులు అంటున్నారు. అల్పాహారం తయారీకి సమయం వృథా అనే కదా మీ బాధ! ఈ వెరైటీలు ఫటాఫట్ చేసుకోవచ్చు. ప్రొటీన్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఈ పదార్థాలను బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకుంటే.. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం.పనీర్ బుర్జీ: పనీర్ ప్రొటీన్‌కు నిలయం. ఇది చాలా త్వరగా జీర్ణం కావడమే కాకుండా రుచిగా కూడా ఉంటుంది. ఒక కప్పు తురిమిన పనీర్, ఒక చిన్న టమాటా, పచ్చిమిర్చి, పసుపు, ఉప్పు, కొద్దిగా నూనె లేదా నెయ్యి సిద్ధం చేసుకోవాలి. పాన్‌లో కొద్దిగా నూనె వేసి పోపు దినుసులు వేసి, తర్వాత టమాటాలు వేసి మగ్గనివ్వాలి. అందులో పసుపు, పచ్చిమిర్చి వేసి, తురిమిన పనీర్, ఉప్పు కలపాలి. 3-4 నిమిషాల పాటు వేయిస్తే పనీర్ బుర్జీ సిద్ధమవుతుంది.గ్రీక్ యోగర్ట్-నట్స్ బౌల్: వంట చేసే సమయం కూడా లేని వారికి ఇది బెస్ట్ ఆప్షన్. ఇది కేవలం ఐదు నిమిషాల్లోనే సిద్ధం చేసుకోవచ్చు. 1 కప్పు గ్రీక్ యోగర్ట్ (పెరుగు), బాదం పప్పులు, చియా విత్తనాలు, ఒక అరటిపండు, కొద్దిగా తేనె ఉంటే చాలు ఈ వెరైటీ రెడీ చేసుకోవచ్చు. ఒక గిన్నెలో పెరుగు తీసుకుని, పైన అరటిపండు ముకలు, బాదం, చియా విత్తనాలు వేసి చివర్లో కాస్త తేనే కలుపుకొంటే చాలు. చిటికెలో బ్రేక్‌ఫాస్ట్ సిద్ధంగా ఉంటుంది.శనగపిండి అట్లు: శాకాహారులకు శనగపిండి ఒక అద్భుతమైన ప్రొటీన్ వనరు. ఒక కప్పు శనగ పిండి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, పసుపు, నీరు పక్కన పెట్టుకోండి. శనగపిండిని గంట జారుడుగా కలుపుకొని అందులో ఉల్లిపాయలు, మిర్చి, పసుపు మిక్స్ చేసకోండి. పెనంపై కొద్దిగా నూనె వేసి అట్లు పోసుకోవాలి. రెండు వైపులా ఎర్రగా కాల్చుకుంటే పోషకాలతో కూడిన బ్రేక్ ఫాస్ట్ రెడీ.మొలకలు-ఉడికించిన గుడ్డు: ఒక కప్పు మొలకెత్తిన గింజలు, రెండు ఉడికించిన గుడ్లు, నిమ్మరసం, మిరియాల పొడి, ఉప్పుతో దీనిని చేసుకోవచ్చు. ఒక గిన్నెలో మొలకలు తీసుకుని, నిమ్మరసం, ఉప్పు, మిరియాల పొడి కలపాలి. పైన ఉడికించిన గుడ్డు ముకలను పెట్టుకుని తింటే చాలాసేపటి వరకు ఆకలి వేయదు.సకినాల పిండి కలపడం ఒక కళ అయితే.. వాటిని చుట్టడం బ్రహ్మవిద్యే! అది అన్ని చేతులకూ చిక్కదు. ఎన్ని మెలికలు తిప్పామన్నది ఇక్కడ ముఖ్యం కాదు. అరచేతిలో పిండిని ఎంత కోమలంగా పట్టుకున్నామన్నది ఇంపార్టెంట్. పిండిముద్దను మూడువేళ్ల మధ్యగా బుజ్జగిస్తున్నట్టు జారవిడుస్తూ, మణికట్టుతో మాయాజాలం చేస్తూ.. వస్త్రంపై సకినం చుట్టాలి. పొందికగా అల్లుతూ, పద్ధతిగా చుట్టాలి. ఇలా చుట్టడంలో పట్టున్న పెద్దమ్మకు సంక్రాంతి సమయంలో తీరిక ఉండదు. వాడకట్టంతా ఆమె జాడ కోసం ఎదురుచూస్తుంటుంది. ఆమె అనుగ్రహం కోసం పడిగాపులు కాస్తుంటారు జనాలు. పెద్దమ్మకు తీరిక ఉన్న రోజునే మూకుడు పెట్టుకుంటామని బతిమాలుకుంటారు. 'మీ ఇంట్లో మూకుడున్న రోజు.. మేమంతా సాయంగా వస్తామ'ని మాటిస్తారు. 'ఇంట్లో పని ముగించుకున్న తర్వాత వస్తాలే!' అని ఆమె అన్నదో లేదో.. దణ్నం పెట్టేసి.. పిండి సిద్ధం చేయడానికి పోలోమని వెళ్లిపోతారు.ఆ పెద్దమ్మ రావడంతోనే.. అంతా అలెర్ట్ అవుతారు. ఆ కళ గల మనిషి... పాత సినిమాల్లో అన్నపూర్ణమ్మ టైపు మెత్తటి మనస్తత్వం ఉన్నదైతే, వీళ్లకు పెద్ద రిలీఫ్. ఎన్నైనా సకినాల పర్వం సజావుగా ముగిస్తే అదే పదివేలు.సకినాలు మూకుడు నుంచి దించగానే.. కాస్త దోరగా, ఇంకాస్త మెత్తగా కటుకులా మారాయేమో అని దడ పుట్టిస్తాయి. కాస్త వేడి చల్లారాక గానీ, అసలు బురబురలు మొదలుకావు. బోల్డ్‌గా చుట్టేస్తే బోలుగా వస్తాయనుకుంటే పొరపాటు. అలాగని పీలగా చుడితే.. అసలుకే ఎసరొస్తుంది. అతి మందం కాకుండా, మరీ మంద్రంగా కాకుండా... ఖరహరప్రియ జన్యమైన మధ్యమావతి రాగంలా కరాగ్రం నుంచి పిండిముద్ద ముద్దుగా దిగాలి. ఆ రాగంలోని ఐదు స్వరాల్లా ఐదు చుట్లు లయ తప్పకుండా శ్రుతిలో తిప్పాలి. అప్పుడు.. అదే రాగంలో అన్నమయ్య కట్టిన అదివో అల్లదివో శ్రీహరివాసం కీర్తనంత గొప్పగా సకినాలు సిద్ధమవుతాయి.

# జెన్ జీల నయా ట్రెండ్ - ట్రావెలింగ్‌లోనూ తమదైన మార్క్?!



ఈ తరం యువత విహారయాత్రల్లోనూ కొత్తదనం వెతుక్కుంటున్నారు. సందర్శక ప్రాంతాలకు వెళ్లామా, చూసొచ్చామా అని కాకుండా, ప్రత్యేకమైన ఇష్టాయిష్టాలు, అభిరుచులను పరిగణనలోకి తీసుకొని విహారయాత్రలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ట్రావెలింగ్‌లోనూ కొత్త ట్రెండ్స్ కొనసాగుతున్నాయి. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

టెక్ డ్రైవ్ ట్రావెల్ : ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లాలనుకుంటే ముందుగానే ఇంటర్నెట్, గూగుల్ యాప్?, ఏఐని ఉపయోగించి అక్కడ చూడాల్సిన ప్రాంతాలను వర్చువల్?గా చూసేస్తున్నారు. ఆ మేరకు ట్రావెలింగ్?కు ప్లాన్ చేస్తున్నారు. ఆయా ప్రాంతాలకు వెళ్లినప్పుడు గైడ్? లేదా స్థానికుల నుంచి సాయం తీసుకోకుండా యాప్స్ ద్వారా భాషను అర్థం చేసుకుంటున్నారు.

***ఆఫ్ గ్రిడ్ :*** బాగా ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలను చూడటానికే చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే, జెన్? జీలు మాత్రం అలాంటి ప్రాంతాలకు వెళ్లడానికి ఆసక్తి చూపట్లేదు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందని, ఎవరికీ పెద్దగా తెలియని చోట్లకి వెళ్లాలనుకుంటుఎ న్నారు.చిన్న వయసులోనే చర్మం ముడతలు పడుతోందా? - ఈ నేచురల్? టిప్స్? పాటిస్తే

**ప్యాషన్** : హాలిడేస్ వచ్చాయని ఏదో ఒక ప్రాంతానికి వెళ్లొద్దామనే ఆలోచనను పక్కన పెట్టేస్తున్నారు. వారి ఇష్టాయిష్టాలు, అభిరుచికి తగిన ప్రాంతాన్ని వెతికి మరీ వెళ్తున్నారు. కొందరైతే సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవడానికి, ప్రశాంతతం కోసం కొన్ని ప్రదేశాలను ఎంపిక చేసుకని మరీ విహారయాత్రలకు వెళ్తున్నారు.

**క్విట్‌కేషన్** : వృత్తి ఉద్యోగాల్లో పని ఒత్తిడికి గురవుతున్న వారంతా ప్రపంచానికి, డిజిటల్ వినియోగానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో సేదతీరాలని భావిస్తున్నారు. అందుకే, ప్రజలు ఉండని ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు ఎంచుకుంటున్నారు. అన్ని ఒత్తిళ్లను పెట్టి విశ్రాంతి తీసుకుంటున్నారు.

**రోడ్ ట్రిప్స్** : రైలు, విమానాల్లో విహారయాత్రకు వెళ్లడం ఓల్డ్? ఫ్యాషన్ అంటున్నారు జెన్?జీ. ఈ తరం యువత ఎంత దూరమైనా సొంత బైకులు, కార్లులో వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. దారి పొడవునా కొత్త ప్రదేశాలను సందర్శిస్తూ తమను తాము తెలుసుకోవాలని భావిస్తున్నారు.

**సెట్ జెట్టింగ్** : సినిమాల్లో చూపించే కొన్ని లొకేషన్స్ అందరిని అబ్బురపరిచేలా ఉంటాయి. కథలు, నవలల్లోని ప్రాంతాల గురించి వివరిస్తుంటారు. అలాంటి ప్రాంతాలను చూడటానికి ఈ తరం యువతీ యువకులంతా ఆసక్తి చూపిస్తున్నారు. టైం దొరికితే చాలు, ఆయా ప్రాంతాలకు బ్యాగ్ సర్దుకొని బయలుదేరుతున్నారు.


అడ్వెంచర్ ఈ తరం యువత సాహసకృత్యాలు చేసేందుకు బాగా ఇష్టపడుతున్నారు. అందుకే, రోజూ చేసే పనులకు బ్రేక్ ఇచ్చి అడ్వెంచర్ ట్రావెలింగ్ చేస్తున్నారు. ట్రెక్కింగ్, హైకింగ్, మౌంటెన్ క్లైంబింగ్, స్కూబా డైవింగ్, స్కై డైవింగ్.. ఇలా సాధారణ జీవితానికి భిన్నంగా, కొత్త ప్రదేశాలను సందర్శించడం లేదా కొత్త పనులు చేయడం వల్ల కలిగే అనుభూతిని ఆస్వాదిస్తున్నారు.




## ఏంటండీ మీరు మరీ అందంగా ఉన్నారు

బుల్లితెరపై సీరియల్ తారలకు ఏ రేంజ్ క్రేజ్ ఉంటుందో చెప్పక్కర్లేదు. ప్రతి రోజూ టీవీల్లో వచ్చే సీరియల్ నటీనటులకు స్టార్ హీరోహీరోయిన్ల మాదిరిగా విపరీతమైన ఫాలోయింగ్ ఉంటుంది. ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో సీరియల్ తారలు చేసే హడావిడి గురించి తెలిసిందే. సీరియల్లో చీరకట్టులో పద్దతిగా కనిపిస్తూ.. తమ నటనతో ఆకట్టుకుంటారు. కానీ ఇప్పుడు నెట్టింట మాత్రం గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తున్నారు. మోడ్రన్ డ్రెస్సులలో గ్లామర్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటున్నారు. పైన ఫోటోను చూశారు కదా.. అందులో కనిపిస్తున్న బ్యూటీని గుర్తుపట్టారా.. ?సీరియల్లో చీరకట్టులో పద్దతిగా కనిపిస్తూ.. తమ నటనతో ఆకట్టుకుంటారు. కానీ ఇప్పుడు నెట్టింట మాత్రం గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తున్నారు. మోడ్రన్ డ్రెస్సులలో గ్లామర్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటున్నారు. పైన ఫోటోను చూశారు కదా.. అందులో కనిపిస్తున్న బ్యూటీని గుర్తుపట్టారా.. ?రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ముద్దుగుమ్మ మంచి ఫ్యాన్ బేస్ ఉంది. చూడచక్కని రూపం.. అమాయకమైన నటనతో కట్టిపడేస్తుంది. సీరియల్ మీనా అలియాస్ అమూల్య గౌడ. ఈ సీరియల్ ద్వారా తెలుగు అడియన్స్ మదిలో మీనా గా చెరగని స్థానం సంపాదించుకుంది.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ముద్దుగుమ్మ మంచి ఫ్యాన్ బేస్ ఉంది. చూడచక్కని రూపం.. అమాయకమైన నటనతో కట్టిపడేస్తుంది. ఆ బ్యూటీ మరెవరో కాదు. గుండెనిండా గుడిగంటలు సీరియల్ మీనా అలియాస్ అమూల్య గౌడ. ఈ సీరియల్ ద్వారా తెలుగు అడియన్స్ మదిలో మీనా గా చెరగని స్థానం సంపాదించుకుంది.ఈ భామను అందరూ ముద్దుగా పూలగంప అని పిలుచుకుంటారు. సీరియల్లో నిత్యం చీరకట్టులో సింపుల్ బయట మాత్రం చాలా ట్రెండిగా కనిపిస్తుంది. సీరియల్లో చక్కగా చీర, తల్లో మల్లెపూలు పెట్టుకుని కనిపించే అమూల్య..

## ఆ రెండు సీన్లు యాడ్ చేసి ఉంటే సినిమా బ్లాక్ బస్టర్ అయ్యేది



స్టార్ డైరెక్టర్స్ లో సుకుమార్ ఒకరు. తన క్రియేటివిటీతో సినిమాలు తెరకెక్కించి మంచి విజయాలను అనుకున్నాడు సుకుమార్. జగడం సినిమాతో కెరీర్ మొదలు పెట్టి ఆర్యసినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నారు. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. వరుసగా సినిమాలు చేస్తూ సక్సెస్ లు అందుకుం టున్నారు. పుష్ప , పుష్ప 2 సినిమాలతో సంచలన విజయాలను అందుకున్నారు సుకుమార్.ఇక ఇప్పుడు సుకుమార్ ఎవరోతో సినిమా చేయనున్నారా అని ఆసక్తి అందరిలో నెలకొంది. ఇదిలా ఉంటే సుకుమార్ ఓ సినిమా గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తాను తెరకెక్కించిన ఓ సినిమాను కథ మార్చి తీసి ఉంటే బ్లాక్ బస్టర్ అయ్యేది అని అన్నారు సుకుమార్. ఆ సినిమా ఏదో తెలుసా.?ఇక ఇప్పుడు సుకుమార్ ఎవరోతో సినిమా చేయనున్నారా అని ఆసక్తి అందరిలో నెలకొంది. ఇదిలా ఉంటే సుకుమార్ ఓ సినిమా గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తాను తెరకెక్కించిన ఓ సినిమాను కథ మార్చి తీసి ఉంటే బ్లాక్ బస్టర్ అయ్యేది అని అన్నారు సుకుమార్. ఆ సినిమా ఏదో తెలుసా.?సుకుమార్ చేసిన సినిమాల్లో మహేష్ బాబుతో చేసిన వన్ నేనొక్కడినే సినిమా ఒకటి. ఈ సినిమా కమర్షియల్ గా విజయం సాధించకపోయినా చాలా మందికి ఫేవరెట్ సినిమా ఇది. ఇప్పటికీ ఓటీటీలో, టీవీల్లో ఈ సినిమాను తెగ చూస్తుంటారు ప్రేక్షకులు. అలాగే ఈ సినిమాలో మహేష్ బాబు యాక్టింగ్, దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం సినిమాకే హైలైట్ గా నిలిచాయి. ఈ సినిమా గురించి గతంలో సుకుమార్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..సుకుమార్ చేసిన సినిమాల్లో మహేష్ బాబుతో చేసిన వన్ నేనొక్కడినే సినిమా ఒకటి. ఈ సినిమా కమర్షియల్ గా విజయం సాధించకపోయినా చాలా మందికి ఫేవరెట్ సినిమా ఇది. ఇప్పటికీ ఓటీటీలో, టీవీల్లో ఈ సినిమాను తెగ చూస్తుంటారు ప్రేక్షకులు. అలాగే ఈ సినిమాలో మహేష్ బాబు యాక్టింగ్, దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం సినిమాకే హైలైట్ గా నిలిచాయి. ఈ సినిమా గురించి గతంలో సుకుమార్ ఓ హీరో నిజానికి డ్రామా ఆడుతున్నాడని, అతనికి మానసిక సమస్యలు లేవని స్పష్టమవుతుంది.కానీ ఆ వెర్షన్ కాదని మేము కథను మార్చి తీశాం.. ఆ వెర్షన్ ఎంపిక చేసుకోకపోవడానికి కారణం, హీరోకు సమస్య లేకపోతే సుకుమార్ అభిప్రాయపడ్డారు. కనీసం రెండు అదనపు సన్నివేశాలను చిత్రీకరించి, ఎడిటింగ్ టేబుల్‌పై రెండు వెర్షన్‌లను పోల్చి చూసే అవకాశం తనకు లభించి ఉంటే బాగుండేదని అలా చేసి ఉంటే సినిమా సూపర్ హిట్ అయ్యుండేది అని సుకుమార్ అన్నారు.కానీ ఆ వెర్షన్ కాదని మేము కథను మార్చి తీశాం.. ఆ వెర్షన్ ఎంపిక చేసుకోకపోవడానికి కారణం, హీరోకు సమస్య లేకపోతే ఎమోషన్స్ తగ్గుతాయని అనుకున్నాం. అయితే, ఈ మైండ్ గేమ్ వెర్షన్ ఎంపిక చేసుకొని ఉంటే హీరోయిజం చాలా బలంగా పెరిగి ఉండేదని సుకుమార్ అభిప్రాయపడ్డారు. కనీసం రెండు అదనపు సన్నివేశాలను చిత్రీకరించి, ఎడిటింగ్ టేబుల్‌పై రెండు వెర్షన్‌లను పోల్చి చూసే అవకాశం తనకు లభించి ఉంటే బాగుండేదని అలా చేసి ఉంటే సినిమా సూపర్ హిట్ అయ్యుండేది అని సుకుమార్ అన్నారు.



## రెట్రో లుక్‌లో తమన్నా మెరుపులు!

ప్రముఖ బ్రాండ్ ‘తోరాణి’ రూపొందించిన పోల్కా డాట్స్ చీరలో తమన్నా 70వ దశకపు బాలీవుడ్ శైలిని గుర్తు చేస్తూనే, దానికి ఒక మోడ్రన్ టచ్ ఇచ్చింది. వింటేజ్ లుక్‌లో ఆమె మెరిసిపోయిన తీరు ఫ్యాషన్ ప్రియులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఎలాంటి దుస్తులనైనా తనదైన శైలిలో క్యారీ చేయగల సామర్థ్యం తమన్నా సొంతం. సంప్రదాయ చీరకట్టులో రెట్రో గ్లామర్ పండించినా, ఆధునిక స్పోర్టీ లుక్‌లో మెరిసినా ఆమె స్టైల్ ఎప్పుడూ ట్రెండ్ సెట్టర్‌గానే ఉంటుంది.వింటేజ్ మ్యాజిక్..తమన్నా ధరించిన తోరాణి చీరలో మస్టర్డ్ ఎల్లో, ముదురు గులాబీ రంగుల కలయిక కనిపిస్తుంది. దీనిపై ఉన్న పెద్ద నల్లటి చుక్కలు పాతకాలపు బాలీవుడ్ ప్రింట్లను గుర్తుకు తెస్తున్నాయి. ఈ కలెక్షన్‌లోని చీరలు లగ్జరీ జార్జెట్ ఫ్యాబ్రిక్‌తో తయారవుతాయి. వీటిపై డిజిటల్ ఫ్లోరల్ ప్రింట్లు కూడా ఉంటాయి. దాదాపు రూ. 19,500 ధర కలిగిన ఈ చీరలు వేసవి కాలానికి ఎంతో సౌకర్యవంతంగా, తేలికగా ఉంటాయి. చీర ఒక ఎత్తయితే, ఆమె ధరించిన స్లీవ్‌లెస్, బ్యాక్‌లెస్ బ్లౌజ్ మరో ఎత్తు. వెనుక వైపు సున్నితమైన ‘బో’ ఆకారంలో ఉండే బ్లౌజ్, వింటేజ్ లుక్‌కు కాస్త బోల్డ్‌నెస్‌ను జోడించింది.దుస్తులు చాలా ఆకర్షణీయంగా ఉండటంతో, తమన్నా అలంకరణను చాలా తక్కువగా ఉంచుకుంది. భారీ ఆభరణాలకు వెళ్లకుండా కేవలం సున్నితమైన గాజులు, స్టేట్‌మెంట్ రింగ్స్ మరియు చిన్నపాటి ఇయర్ రింగ్స్‌తో సరిపెట్టింది. ఆమె జుట్టును ఒక పక్కకు వాల్చి, పెద్ద అలల తరహాలో స్టైల్ చేయడం వల్ల ఓల్డ్ స్కూల్ చార్మ్ స్పష్టంగా కనిపిస్తోంది.కేవలం చీరలోనే కాదు, అంతకుముందు తమన్నా లాంజ్ సెట్ ఇంటర్నెట్‌ను షేక్ చేసింది. సాధారణంగా రెడ్ కార్పెట్‌పై గౌన్లు కనిపిస్తాయి, కానీ తమన్నా స్పోర్టీ లుక్‌లో వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. దీనికి తోడుగా ‘సెలిన్’ బ్యాగ్, డైమండ్ నెక్లెస్ ధరించి ‘లగ్జరీ ప్లస్ స్పోర్టీ’ వైబ్‌ను పండించింది.

## వేదం, మిరపకాయ్ సినిమాల్లో నటించిన దీక్షా సేత్ గుర్తుందా



పుట్టింది ఢిల్లీలో అయినా, పెరిగింది మాత్రం భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో. ఒకప్పుడు ‘వేదం’ వంటి సినిమాలతో యూత్ కలల రాజకుమారిగా వెలిగిన ఆ సుందరి ప్రయాణం ఇప్పుడు ఒక కొత్త మలుపు తీసుకుంది. ఆమె ఒకప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ ప్రామిసింగ్ హీరోయిన్. ‘స్టైలిష్ స్టార్’ సరసన ఒక వినూత్నమైన పాత్రలో కనిపించి మెప్పించింది. సముద్ర గర్భంలో దాగి ఉన్న ప్రాచీన ఓడల శకలాలను, చరిత్రను వెలికితీసే ‘మెరైన్ ఆర్కియాలజిస్ట్’ అవ్వాలని కలలు కనింది. కానీ విధి మరోలా తలచింది. ఒక కాలేజ్ ఈవెంట్ లో ఆమెను చూసిన ఒక స్కౌట్, ఆమె జీవిత గమనాన్నే మార్చేశారు. అలా వెండితెరపై ‘పూజ’గా మన ముందుకు వచ్చిన ఆ అందాల నటి మరెవరో కాదు.. దీక్షా సేత్.1990 ఫిబ్రవరి 14న ఢిల్లీలో జన్మించిన దీక్షా సేత్ బాల్యం అంతా ప్రయాణాలతోనే గడిచింది. ఆమె తండ్రి ఐటీసీ లిమిటెడ్ లో పనిచేయడం వల్ల ఆయనకు తరచుగా బదిలీలు అయ్యేవి. ఫలితంగా ముంబై, చెన్నై, కోల్‌కతా, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ ఇలా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఆమె నివసించింది. కేవలం ఇండియాలోనే కాదు, కొన్నాళ్లు నేపాల్‌లోని ఖాట్మండులో కూడా ఉంది. ఈ భిన్నమైన వాతావరణాల్లో పెరగడం వల్ల ఆమెకు విభిన్న సంస్కృతులపై అవగాహన పెరిగింది.

## హేయ్..! మత్తువదలరా 2 బ్యూటీ.. నువ్వేనా.



సింహ కోడూరి, సత్య ప్రధాన పాత్రల్లో దర్శకుడు రితిష్ రానా తెరకెక్కించిన చిత్రం ‘మత్తు వదలరా–2’. ఇందులో ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మత్తు వదలరా మూవీకి సీక్వెల్‌గా రూపొందిన ఈ చిత్రం.. మధ్య విడుదలై థియేటర్లలో ప్రేక్షకులకు ఫుల్ మీల్స్ పెట్టింది.

అలాగే ఓటీటీలోకి కూడా ట్రెండింగ్ లో దూసుకుపోతూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలోని ప్రతీ క్యారెక్టర్ కావల్సినంత హ్యూమర్ అందిస్తుంది. ముఖ్యంగా సత్య కామెడీ సినిమాకే హైలైట్ అని చెప్పాలి. ఇదిలా ఉంచితే.. అప్పట్లో ఇన్‌స్టాలో ‘వేర్ ఇజ్ రియా’ అని మీమ్స్ ట్రెండ్ అయిన సంగతి తెలిసిందే.అలాగే ఓటీటీలోకి కూడా ట్రెండింగ్ లో దూసుకుపోతూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలోని ప్రతీ క్యారెక్టర్ కావల్సినంత హ్యూమర్ అందిస్తుంది. ముఖ్యంగా సత్య కామెడీ సినిమాకే హైలైట్ అని చెప్పాలి. ఇదిలా ఉంచితే.. అప్పట్లో ఇన్‌స్టాలో ‘వేర్ ఇజ్ రియా’ అని మీమ్స్ ట్రెండ్ అయిన సంగతి తెలిసిందేఇక ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా తన అందంతో కట్టిపడేసింది. ఇప్పటికీ ఈ సినిమాను ఓటీటీలో చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు. కాగా ఈ సినిమాలో ప్రతీ పాత్ర ఆకట్టుకోగా ఇప్పుడు ఓ అమ్మడి గురించి నెటిజన్స్ గూగుల్ లో గాలిస్తున్నారు.ఇక ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా తన అందంతో కట్టిపడేసింది. ఇప్పటికీ ఈ సినిమాను ఓటీటీలో చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు. కాగా ఈ సినిమాలో ప్రతీ పాత్ర ఆకట్టుకోగా ఇప్పుడు ఓ అమ్మడి గురించి నెటిజన్స్ గూగుల్ లో గాలిస్తున్నారు.మత్తువదలరా 2 మూవీలో నటి రోషిణికి కూతురు క్యారెక్టర్‌లో నటించిన అమ్మాయి గుర్తుందా.? శాన్వి పాత్ర స్క్రీన్‌పై కనిపించేది కొంతసేపే.. అయినా ఆమె తన నటన, అందంతో ఆకట్టుకుంది. ఉన్నది కొంతసేపు అయినా ఆమె ప్రేక్షకులను కాట్టిపడేసింది. ఆమె మరెవరో కాదు.. సింధు రెడ్డి.

మత్తువదలరా 2 మూవీలో నటి రోషిణికి కూతురు క్యారెక్టర్‌లో నటించిన అమ్మాయి గుర్తుందా.? శాన్వి పాత్ర స్క్రీన్‌పై కనిపించేది కొంతసేపే..

అయినా ఆమె తన నటన, అందంతో ఆకట్టుకుంది. ఉన్నది కొంతసేపు అయినా ఆమె ప్రేక్షకులను రీల్స్ ద్వారా ఫేమస్ అయిన ఈ బ్యూటీకి.. ఇదే మొదటి తెలుగు చిత్రం. ఇన్‌స్టాలో మాంచి ఫాలోయింగ్ సంపాదించిన ఈ చిన్నది.. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోలు షేర్ చేస్తూ ఫాలోవర్స్‌ను అలరిస్తోంది. ఈ అమ్మడి ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ఇన్‌స్టాలో రీల్స్ ద్వారా ఫేమస్ అయిన ఈ బ్యూటీకి.. ఇదే మొదటి తెలుగు చిత్రం. ఇన్‌స్టాలో మాంచి ఫాలోయింగ్ సంపాదించిన ఈ చిన్నది.. లేటెస్ట్ ఫోటోలు షేర్ చేస్తూ ఫాలోవర్స్‌ను అలరిస్తోంది. ఈ అమ్మడి ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.